ప్రజాశక్తి

మంగళవారం 25 మార్చి 2025

8 పేజీలు



విశాఖపట్నం



అనకాపల్లి

ఉత్సాహం.. ఉత్కంఠ

హోరాహోరీ పోరులో ఢిల్లీ క్యాపిటల్స్ విజయం

విశాఖలో క్రికెట్ సందడి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ

క్రికెట్ అభిమానుల కేరింతలు, కోలాహలంతో మధురవాడలోని ఎసిఎ - విడిసిఎ క్రికెట్ స్టేడియంలో సోమవారం సాయంత్రం పండగ వాతావరణం నెలకొంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ - 2025లో భాగంగా సోమవారం విశాఖలో ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్ మధ్య జరిగిన మ్యాచ్ ఆద్యంతం ఉత్సాహం నింపింది. తుదకు తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు నుంచి ఇంపాక్ట్ ప్లేయర్‌గా బరిలో దిగిన అశుతోష్ శర్మ 5 ఫోర్లు, 5 సిక్సులతో 65 (31) పరుగులు చేసి ఢిల్లీకి ఘన విజయాన్ని అందించాడు. ఆఖరి ఓవర్ వరకూ మ్యాచ్ సాగడంతో అభిమానులు ఊపిరి బిగపట్టి చూశారు.



ఎసిఎ - విడిసిఎ స్టేడియంలో అభిమానుల సందడి



ఢిల్లీని గెలిపించిన అశుతోష్ శర్మ

తొలుత లక్నో సూపర్ జెయింట్స్ బ్యాటర్లు మిచెల్ మార్ష్, నికోలస్ పూరన్ ఒకరికొకరు పోటాపోటీగా సిక్సులు కొట్టి అలరించారు. ఈ క్రమంలో ఆరు సిక్స్‌లు, ఆరు ఫోర్లతో మిచెల్ మార్ష్ 72 (36), ఆరు ఫోర్లు, ఏడు సిక్స్‌లతో నికోలస్ పూరన్ 75 (30) పరుగులు చేయడంతో లక్నో సూపర్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లు ముగిసే సమయానికి 8 వికెట్లు కోల్పోయి 209 పరుగులు చేసింది. ఢిల్లీ బౌలింగ్ విభాగంలో మిచెల్ స్టార్క్ 42 పరుగులు ఇచ్చి 3 వికెట్లు తీయగా, కుల్దీప్ యాదవ్ 20 పరుగులు ఇచ్చి 2 వికెట్లు మిగతా 2లో..

ప్రజల సహకారంతో రుషికొండ బీచ్ అభివృద్ధి

ప్రజాశక్తి -మధురవాడ

ప్రజల సహకారంతో రుషికొండ బీచ్‌ను దేశంలోనే ఉన్నతంగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర టూరిజం శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. సోమవారం రుషికొండ బీచ్‌లో బ్లూ ఫ్లాగ్ బీచ్ జెండాను ఆయన పునరుద్ధరణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలోని 13 బీచ్‌ల్లో రుషికొండ బ్లూ ఫ్లాగ్ హోదాను కలిగి ఉండటం అదృష్టమన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వహణ బాగోలేకపోవడం వల్ల బ్లూ ఫ్లాగ్ బీచ్ గుర్తింపు రద్దయిందని తెలిపారు. తిరిగి రాష్ట్ర ప్రభుత్వం, సిబ్బంది సహకారంతో ఆ హోదా దక్కిందని అన్నారు. రుషికొండ బీచ్‌లో అన్ని సదుపాయాలు కల్పిస్తే దేశ, విదేశీ పర్యాటకులు వస్తారన్నారు. టూరిజం అధికారులు దీనిపై దృష్టి సారించాలన్నారు. స్థానిక దుకాణ దారులకు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. వారికి ఇచ్చిన స్థలంలో వారు వ్యాపారం చేసుకోవాలని, ఆక్రమణలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని అన్నారు. టిడిపి భీమిలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గంటా రవితేజ మాట్లాడుతూ స్థానిక సమస్యలను ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అసెంబ్లీలో ప్రస్తావించారన్నారు. రానున్న రోజుల్లో రుషికొండ బీచ్ అభివృద్ధికి ఆయన కృషి చేస్తారని తెలిపారు. అనంతరం టూరిజం శాఖ అధికారులు మాట్లాడుతూ రుషికొండలో చేపట్టబోయే అభివృద్ధి పనులను వివరించారు. కార్యక్రమంలో టూరిజం శాఖ ఎమ్‌డి ఆమ్రపాలి, జెసి మయూర్ అశోక్, స్థానిక కార్పొరేటర్లు నొడగల అప్పారావు, పిళ్ళా మంగమ్మ పాల్గొన్నారు.



బ్లూ ఫాగ్‌ను ఎగురవేసిన మంత్రి దుర్గేష్

కార్మికులపై కేసులు ఎత్తివేయాలి

వార్త 4లో..


పుట్టెడు దు:ఖంలోనూ పది పరీక్షకు..

వార్త 5లో..

రవాణా కార్మికుల సమస్యలపై ధర్నాలు

వార్త 2లో..

వార్త 8లో..



పరవాడలో జరిగిన ధర్నాలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం

ప్రజా సమస్యలపై సిపిఎం ధర్నాలు

మూల స్వయంభూవరం గ్రామాన్ని సురక్షిత ప్రాంతానికి తరలించాలి : లోకనాథం

అకడమిక్ ఎక్సెలెన్స్‌కు ప్రాధాన్యం

వందేళ్ల ఆంధ్ర విశ్వకళాపరిషత్ వేడుకను ఘనంగా నిర్వహిస్తాం

'ప్రజాశక్తి'తో ఎయు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జిపి రాజశేఖర్



ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

అకడమిక్ ఎక్సెలెన్స్, గ్లోబల్ విజిబిలిటీకి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగనున్నట్టు ఎయు విసి ప్రొఫెసర్ జిపి రాజశేఖర్ తెలిపారు. విశాఖలోనే జన్మించి, ఇక్కడి చదువుల బడి విశ్వకళామతల్లి ఒడిలో విద్యనభ్యసించిన తాను ఆంధ్ర విశ్వ కళాపరిషత్‌కు విసిగా రావడం ఎంతో అనందం కలిగించిందని పేర్కొన్నారు. ఎయు నూతన విసిగా మార్చి1న బాధ్యతలు తీసుకున్న ఆయనను 'ప్రజాశక్తి' పలకరించగా పలు విషయాలను తెలియజేశారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే..

విసిగా బాధ్యతలు తీసుకున్నాక ఏ అంశంపై ఫోకస్ చేస్తున్నారు ?

అకడమిక్ ఎక్సెలెన్స్, గ్లోబల్ విజిబిలిటీకి ప్రయత్నం చేస్తున్నాను. ఇదే నా నినాదం. అకడమిక్ పరంగా ఎయు ఇప్పటికే ఎంతో ఖ్యాతి చెందింది. ప్రత్యేకతలతో కూడిన అకడమిక్ విలువలను వెలికితీసి గ్లోబల్ విజిబిలిటీ కలిగించే ప్రయత్నం చేస్తున్నాను.

విద్యాభివృద్ధికి ప్రణాళికలు ఏమిటి ?

ఎయులోగల ఆర్ట్స్, ఇంజినీరింగ్, సైన్స్, ఇతర కాలేజీల్లో పాఠ్య ప్రణాళికలను సమీక్ష చేసేలా ప్లాన్



చేస్తున్నాను. నూతన విద్యా విధానం - 2020 అమలుకు కృషి చేస్తూ ఎప్పటికప్పుడు ప్రణాళికలతో ముందుకు వెళ్లేదిశగా చర్యలు తీసుకుంటాను.

ఎయు విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలను ఎలా పరిష్కరిస్తారు ?

విద్యార్థుల సమస్యలను తెలుసుకుంటున్నాను. ఒక్కొక్కటీ పరిష్కరించే దిశగా ఎయులోని మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

ఉత్సాహం.. ఉత్కంఠ

పడగొట్టాడు. 210 పరుగులు విజయ లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన ఢిల్లీ క్యాపిటల్స్ మొదటి ఓవర్‌లోనే రెండు కీలక వికెట్లను, తొలి ఐదు వికెట్లను 65 పరుగులకే కోల్పోయింది. ఈ క్రమంలో బ్యాటింగ్‌కు వచ్చిన అశుతోష్ శర్మ, విప్రజ్ నిగంలు ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే ప్రయత్నం చేశారు. 16 ఓవర్లు ముగిసేనాటికి ఢిల్లీ క్యాపిటల్స్ స్కోర్ 168 పరుగులకు 6 వికెట్లుగా ఉంది. ఇంపాక్ట్ ప్లేయర్‌గా బరిలో దిగిన అశుతోష్ శర్మ 5 ఫోర్లు, 5 సిక్సులతో 65 (31) పరుగులు చేసి తుదకు ఢిల్లీకి ఘన విజయాన్ని అందించాడు.

స్టేడియంలో ప్రముఖుల సందడి

ఢిల్లీ క్యాపిటల్స్ - లక్నో సూపర్ జెయింట్స్ మధ్య జరిగిన ఈ మ్యాచ్‌ను చూసేందుకు పలువురు ప్రముఖులు స్టేడియంకు విచ్చేశారు. వారిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు ఎం.శ్రీ భరత్ ఉన్నారు.

కాంప్లిమెంటరీ టికెట్లు అమ్ముతున్న ముగ్గురు అరెస్టు

స్టేడియం సమీపంలో కాంప్లిమెంటరీ టికెట్లను బ్లాక్‌లో అమ్ముతున్న ముగ్గురిని టాస్క్ ఫోర్స్ అధికారులు అరెస్టు చేశారు.

అకడమిక్ ఎక్సెలెన్స్‌కు ప్రాధాన్యం

విభాగాల అధికారులతో ఎప్పటికప్పుడూ సమీక్షలు నిర్వహించి తగిన రీతిలో పరిష్కారానికి కృషి చేసేలా చర్యలుంటాయి. హాస్టళ్ల పర్యటనలు చేస్తున్నాను. ప్రణాళిక తయారు చేసి పరిష్కారానికి కృషిచేస్తాను.

ఎయు సమాచారం అప్‌డేషన్‌కు ఏం చేయబోతున్నారు ?

మీడియా సెల్‌ను పునర్నిర్మాణం చేయబోతున్నాం. అనేక వసతులను ఏర్పాటు చేసేందుకు ప్లాన్ రూపొందిస్తున్నాం. త్వరలో జరగబోయే 100 ఏళ్ల ఎయు ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నాం. 1926 ఏప్రిల్ 26న ఎయు ఏర్పాటైంది. 2026 ఏప్రిల్ 26కు వందేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచే కార్యక్రమాలను ప్లాన్ చేస్తున్నాం.



కలెక్టరేట్ వద్ద నినాదాలు చేస్తున్న ఆశా వర్కర్లు

ఆశాల ఆందోళన

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఆశా వర్కర్లను జాబ్ చార్ట్ ప్రకారం పని చేసుకోనివ్వాలని ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) విశాఖ జిల్లా గౌరవ అధ్యక్షురాలు పి.మణి, అధ్యక్షురాలు బి.పద్మ, కార్యదర్శి వి.మేరీ డిమాండ్ చేశారు. సోమవారం యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ఆశా వర్కర్స్‌ను రెగ్యులర్ చేయాలని, పని భారం తగ్గించాలని అన్నారు. జాబ్ చార్ట్ ప్రకారం తగిన పని కేటాయించాలన్నారు. ఎండల తీవ్రత రీత్యా ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పనిచేయడానికి అవకాశం కల్పించాలన్నారు. కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలన్నారు. కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను ఆశాలుగా మార్పు చేయాలన్నారు. చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని, పెన్షన్ ఇవ్వాలని కోరారు.

సమస్యలను పరిష్కరించకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కోశాధికారి వై.సీతారత్నం, ఎస్.అరుణ కుమారి, ఎన్.శాంతి, పి.రజని తదితరులు పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT BHEEMUNIPATNAM.
E.P. NO. 40/2023 IN DISPUTE NO. 494/2017

Between:
M/s. Margadarsi Chit Fund Private Limited, Miyapur Branch, Rangareddy Dist, Telangana State. Rep. by its Manager, K.Sridhar .. DECREEHOLDER
And:
M/s. Disha Interiors and 5 Others . . . JUDGEMENT DEBTORS.

PROCLAMATION OF SALE

Notice is hereby given that by an order of the Court named above the property of 3rd JDR (i.e. K.MURALI KRISHNA, S/o. K.RAMULU) mentioned in the schedule here under has been ordered to be sold by public auction in satisfaction of the claim of the decreeholder mentioned in the above E.P for sum of **Rs.18,11,999/-** (excluding publication charges and battas) up to the date of sale in the aforesaid dispute against the Judgement Debtor mentioned above.

Public are hereby informed that the sale will be by public auction and the same will be held between **10-30 A.M. to 05.00 P.M. on 11-04-2025** at public court i.e. PRINCIPAL JUNIOR CIVIL JUDGE 'S COURT, BHEEMUNIPATNAM. At the sale the public are generally invited to bid either personally or by duly authorised agent subject to terms and conditions to sale which may be had from the counsel for the decree holder whose address particulars are furnished hereunder:

SCHEDULE OF PROPERTY
THE IMMOVABLE PROPERTY OF JDR 3:
All that piece & parcel of site admeasuring 54.65 Sq.yards or 45.69 Sq.Mtrs. being undivided and unspecified share out of 812 Sq.yards or 677.208 Sq.Mtrs together with a flat constructed upto slab level bearing Flat No. 403 measuring 1370 Sft. (including common areas and balconies) in the third floor and car parking measuring 100 Sft. in the stilt of "SIMHAGIRI ENCLAVE" in Plot No.13 of Sirugudi Nagar layout, covered by Patta No.278, Survey No.51. of Yendada Village, with the limits of Greater Visakhapatnam Municipal Corporation, in the registration sub district of Madhurawada, Visakhapatnam and bounded as follows:-
BOUNDARIES OF FLAT NO.403 IN 3rd FLOOR:-
NORTH: SET BACK OPEN SPACE,
SOUTH: STAIRCASE, OPEN SPACE AFTER THAT FLAT NO.402,
EAST: SET BACK OPEN SPACE,
WEST: SET BACK OPEN SPACE.
DHR VALUE :
FA'S VALUE :- Rs.25,00,000/-
JDR VALUE : Not furnished as the Jdr did not furnish the same.

PPS ASSOCIATES,
P MURALI GOPAL, Y SUJATHA, J.V.PREMA SAI, ADVOCATES,
D.NO.49-19-20, LALITHANAGAR, VISAKHAPATNAM 550 016.
Cell: 98483 20248. 97018 62649, 98486 95558.

రవాణా కార్మికుల సమస్యలపై ధర్నాలు



విశాఖలో ధర్నా చేస్తున్న రవాణా రంగ కార్మికులు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్/అనకాపల్లి

రవాణా కార్మికుల సమస్యలను పరిష్కరించాలంటూ విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో సోమవారం ధర్నాలు నిర్వహించారు. విశాఖలోని జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద తలపెట్టిన ధర్నాను ఉద్దేశించి సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించకుంటే మే 20 నుంచి రవాణా కార్మికులు బంద్‌కు దిగక తప్పదని హెచ్చరించారు. రవాణా రంగంలో రిక్షా మొదలుకొని ఆటో, ట్యాక్సీ, లారీ, ప్రైవేట్ బస్సు, ఆర్టీసీ వగైరాలన్నీ తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడ్డాయన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలే ఈ దుస్థితికి కారణమని తెలిపారు. రవాణా రంగంలో పనిచేస్తున్న వారికి కనీస వేతనాలు, చట్టబద్ధ సౌకర్యాలు, సామాజిక సంక్షేమ చట్టం.. ఇలా ఏవీ అమలు కావడం లేదన్నారు. మోటార్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు బి.జగన్ మాట్లాడుతూ పుండు మీద కారం చల్లిన చందంగా మోటారు వాహనాల చట్ట సవరణలో భారీగా పెంచిన పెనాల్టీల భారంతో నడ్డి విరుగుతోందని తెలిపారు. కార్యక్రమంలో విశాఖ ఆటో రిక్షా కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి.రాజ్‌కుమార్, కె.సత్యనారాయణ, విశాఖ క్యాబ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పోలినాయుడు, బాబ్జి, ఆనందం, కృష్ణ, వెంకటేష్, రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

అనకాపల్లిలో..

మోటారు కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతూ అనకాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద సిఐటియు ఆధ్వర్యాన సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.శంకరరావు మాట్లాడుతూ దేశ అభివద్ధిలో కీలకంగా ఉన్న మోటార్ రంగ కార్మికుల సమస్యల పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉందని విమర్శించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పరమేశ్వరరావు, అద్దె బస్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎన్‌పి నాయుడు, పలక సత్యనారాయణ, శ్రీనువాసరావు, శంకర్రావు, ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు సూరిశెట్టి బాబునాయుడు చింత శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE V ADDITIONAL DISTRICT JUDGE CUM MAHILA SESSIONS JUDGE AT VIZIANAGARAM
I.A.NO. 3/2023 in O.S. No. 73/ 2016

Between:
Sridharala Rajesh Gupta . ..**Petitioner / Plaintiff**
And:
Smt. B.Lakshminasramma and others. ...**Respondents / Defendants.**
To,
R-27: Smt. Kankipati Sharmila, W/o Krishan Narasimha Raju,Hindu, aged 41 years, MIG-26, Narsipalem, Vuda Layout, NAD Post Visakhapatnam-530018.
R-85: Gottimukkala Kishore Kumar Varma, S/o Satyanarayana Raju, Hindu, aged 41 years, Flat no.315,Residing at D.No.53-16-80/5, Durgalamma Temple Maddilapalem, Visakhapatnam-530013.
Proposed Respondents 27, 85

Please take notice that the above named petitioner/Plaintiff has instituted the above IA. Against you Under Order 1 Rule 10 of C.P.C.for adding of R.1 to R.120 as necessary parties in the above said suit and proceedings and the same is stands posted to **11-04-2025** for your appearance, on that day you are personally or through Advocate attend before the Honourable court at 10.30.A.M failing which the matter will be heard and determined in your absence ex-parte as per law.

P.SATYANARAYANA MURTHY & **P.V.S.A.MURTHY,** Advocates
Visakhapatnam. **Cell: 9440115234**

గ్రామ పంచాయితీ కార్యాలయం - పెద్దిపాలెం

రేఖా నెం. 21/2025 — టెండరు ప్రకటన — తేదీ.25-03-2025

విశాఖపట్నం జిల్లా, ఆనందపురం మండలం, పెద్దిపాలెం గ్రామపంచాయితీ నందు, దిగువ షెడ్యూలు నందుదహరించిన పనులను **2025-26 సం.నకు** కాంట్రాక్టు పద్ధతిపై చేయుటకు పనివార్ని సప్లయి చేయుటకు తే: 29-03-2025దిన మధ్యాహ్నం 12 గంటల వరకు పెద్దిపాలెం గ్రామ సచివాలయం నందు ఈ దిగువ సంతకం దారునిచే గానీ, వారి అనుమతి పొందిన యితర ఉద్యోగిచే గానీ, సీలు వేసిన టెండర్లు స్వీకరించబడును. స్వీకరించబడిన టెండర్లు అదేరోజు మధ్యాహ్నం గం.3.00 లకు అప్పటికి హాజరైన టెండరుదార్ల సమక్షములో తెరువబడును. టెండర్లలో పాల్గొనదలచిన వారు టెండరు ధరవత్తు చెల్లించి, టెండరు షరతులకు లోబడి టెండర్లలో పాల్గొనవలెను.

షెడ్యూల్

క్ర.నెం	పని వివరములు	పనివారి సంఖ్య	ధరావత్తు రూ.
1	పారిశుధ్య పనులు	05	10,000/-
2.	వీధిలైట్లు నిర్వహణ & బిగింపు పనులు	02	
3.	మంచినీటి పంపు ఆపరేటింగ్ & నిర్వహణ పనులు	01	
4.	ఆఫీసు అటెండర్	01	

గమనిక : **(1)** పై పనుల యొక్క టెండర్లు శ్రీ జిల్లా కలెక్టర్ (పం.వి.), విశాఖపట్నం వారి అనుమతికి లోబడి ఖరారు చేయుట మరియు కాంట్రాక్టు పనులకు చెల్లింపులు చేయుట జరుగును. **(2)** టెండర్లు ఎట్టి కారణం చూపి గానీ, చూపకుండా గానీ, రద్దు పరుచుటకు, వాయిదా వేయుటకు, తిరస్కరించుటకు గ్రామపంచాయితీకి పూర్తి అధికారము గలదు. **(3)** పూర్తి షరతులు, యితర వివరములు కార్యాలయ పనివేళలందు పంచాయితీ కార్యదర్శి వారిని సంప్రదించి తెలుసుకొనగలరు.

సం/- వి.ప్రసాద్, పంచాయితీ కార్యదర్శి, గ్రామపంచాయితీ, పెద్దిపాలెం ఆనందపురం మండలం

సం/- బావిశెట్టి భారతమ్మ, సర్పంచ్, గ్రామపంచాయితీ, పెద్దిపాలెం ఆనందపురం మండలం.

గ్రామ పంచాయితీ కార్యాలయం - తర్లువాడ

రేఖా నెం. 2/2025 — టెండరు ప్రకటన — తేదీ.25-03-2025

విశాఖపట్నం జిల్లా, ఆనందపురం మండలం, తర్లువాడ గ్రామపంచాయితీ నందు, దిగువ షెడ్యూలు నందుదహరించిన పనులను **2025-26 సం.నకు** కాంట్రాక్టు పద్ధతిపై చేయుటకు పనివార్ని సప్లయి చేయుటకు తే: 28-03-2025దిన మధ్యాహ్నం 12 గంటల వరకు తర్లువాడ గ్రామ సచివాలయం నందు ఈ దిగువ సంతకం దారునిచే గానీ, వారి అనుమతి పొందిన యితర ఉద్యోగిచే గానీ, సీలు వేసిన టెండర్లు స్వీకరించబడును. స్వీకరించబడిన టెండర్లు అదేరోజు మధ్యాహ్నం గం.3.00 లకు అప్పటికి హాజరైన టెండరుదార్ల సమక్షములో తెరువబడును. టెండర్లలో పాల్గొనదలచిన వారు టెండరు ధరవత్తు చెల్లించి, టెండరు షరతులకు లోబడి టెండర్లలో పాల్గొనవలెను.

షెడ్యూల్

క్ర.నెం	పని వివరములు	పనివారి సంఖ్య	ధరావత్తు రూ.
1	పారిశుధ్య పనులు	05	10,000/-
2.	వీధిలైట్లు నిర్వహణ	01	
3.	మంచినీటి పంపు నిర్వహణ ప్లంబింగ్ పనులు	04	
4.	ఆటోడ్రైవర్ కమ్ మేనేజ్‌మెంట్	01	

గమనిక : **(1)** పై పనుల యొక్క టెండర్లు శ్రీ జిల్లా కలెక్టర్ (పం.వి.), విశాఖపట్నం వారి అనుమతికి లోబడి ఖరారు చేయుట మరియు కాంట్రాక్టు పనులకు చెల్లింపులు చేయుట జరుగును. **(2)** టెండర్లు ఎట్టి కారణం చూపి గానీ, చూపకుండా గానీ, రద్దు పరుచుటకు, వాయిదా వేయుటకు, తిరస్కరించుటకు గ్రామపంచాయితీకి పూర్తి అధికారము గలదు. **(3)** పూర్తి షరతులు, యితర వివరములు కార్యాలయ పనివేళలందు పంచాయితీ కార్యదర్శి వారిని సంప్రదించి తెలుసుకొనగలరు.

సం/- ఎ.ధనుంజయరావు, పంచాయితీ కార్యదర్శి, గ్రామపంచాయితీ, తర్లువాడ ఆనందపురం మండలం

సం/- బి.ఆర్.బి.నాయుడు సర్పంచ్, గ్రామపంచాయితీ, తర్లువాడ ఆనందపురం మండలం.

గ్రామ పంచాయితీ కార్యాలయం - గిడిజాల

రేఖా నెం. 3/2025 — టెండరు ప్రకటన — తేదీ.25-03-2025

విశాఖపట్నం జిల్లా, ఆనందపురం మండలం, గిడిజాల గ్రామపంచాయితీ నందు, దిగువ షెడ్యూలు నందుదహరించిన పనులను **2025-26 సం.నకు** కాంట్రాక్టు పద్ధతిపై చేయుటకు పనివార్ని సప్లయి చేయుటకు తే: 29-03-2025దిన మధ్యాహ్నం 12 గంటల వరకు గిడిజాల గ్రామ సచివాలయం నందు ఈ దిగువ సంతకం దారునిచే గానీ, వారి అనుమతి పొందిన యితర ఉద్యోగిచే గానీ, సీలు వేసిన టెండర్లు స్వీకరించబడును. స్వీకరించబడిన టెండర్లు అదేరోజు మధ్యాహ్నం గం.3.00 లకు అప్పటికి హాజరైన టెండరుదార్ల సమక్షములో తెరువబడును. టెండర్లలో పాల్గొనదలచిన వారు టెండరు ధరవత్తు చెల్లించి, టెండరు షరతులకు లోబడి టెండర్లలో పాల్గొనవలెను.

షెడ్యూల్

క్ర.నెం	పని వివరములు	పనివారి సంఖ్య	ధరావత్తు రూ.
1	పారిశుధ్య పనులు	06	10,000/-
2.	వీధిలైట్లు నిర్వహణ	01	
3.	మంచినీటి పంపు నిర్వహణ ప్లంబింగ్ పనులు	04	
4.	ఆటో మేనేజ్‌మెంట్	01	
5.	ఆఫీసు స్వీపర్ కమ్ అటెండర్	01	

గమనిక : **(1)** పై పనుల యొక్క టెండర్లు శ్రీ జిల్లా కలెక్టర్ (పం.వి.), విశాఖపట్నం వారి అనుమతికి లోబడి ఖరారు చేయుట మరియు కాంట్రాక్టు పనులకు చెల్లింపులు చేయుట జరుగును. **(2)** టెండర్లు ఎట్టి కారణం చూపి గానీ, చూపకుండా గానీ, రద్దు పరుచుటకు, వాయిదా వేయుటకు, తిరస్కరించుటకు గ్రామపంచాయితీకి పూర్తి అధికారము గలదు. **(3)** పూర్తి షరతులు, యితర వివరములు కార్యాలయ పనివేళలందు పంచాయితీ కార్యదర్శి వారిని సంప్రదించి తెలుసుకొనగలరు.

సం/- ఎ.ధనుంజయరావు, పంచాయితీ కార్యదర్శి, గ్రామపంచాయితీ, గిడిజాల ఆనందపురం మండలం

సం/- షిణగం అప్పలరాజు సర్పంచ్, గ్రామపంచాయితీ, గిడిజాల ఆనందపురం మండలం.

గ్రామ పంచాయితీ కార్యాలయం - బి.పి.వి.కల్లాలు

రేఖా నెం. 3/2025 — టెండరు ప్రకటన — తేదీ.25-03-2025

విశాఖపట్నం జిల్లా, ఆనందపురం మండలం, బి.పి.వి.కల్లాలు గ్రామపంచాయితీ నందు, దిగువ షెడ్యూలు నందుదహరించిన పనులను **2025-26 సం.నకు** కాంట్రాక్టు పద్ధతిపై చేయుటకు పనివార్ని సప్లయి చేయుటకు తే: 27-03-2025దిన మధ్యాహ్నం 12 గంటల వరకు బి.పి.వి.కల్లాలు గ్రామ సచివాలయం నందు ఈ దిగువ సంతకం దారునిచే గానీ, వారి అనుమతి పొందిన యితర ఉద్యోగిచే గానీ, సీలు వేసిన టెండర్లు స్వీకరించబడును. స్వీకరించబడిన టెండర్లు అదేరోజు మధ్యాహ్నం గం.3.00 లకు అప్పటికి హాజరైన టెండరుదార్ల సమక్షములో తెరువబడును. టెండర్లలో పాల్గొనదలచిన వారు టెండరు ధరవత్తు చెల్లించి, టెండరు షరతులకు లోబడి టెండర్లలో పాల్గొనవలెను.

షెడ్యూల్

క్ర.నెం	పని వివరములు	పనివారి సంఖ్య	ధరావత్తు రూ.
1	పారిశుధ్య పనులు	02	10,000/-
2.	వీధిలైట్లు నిర్వహణ & బిగింపు పనులు	01	
3.	మంచినీటి పంపు ఆపరేటివ్ & నిర్వహణ పనులు	01	

గమనిక : **(1)** పై పనుల యొక్క టెండర్లు శ్రీ జిల్లా కలెక్టర్ (పం.వి.), విశాఖపట్నం వారి అనుమతికి లోబడి ఖరారు చేయుట మరియు కాంట్రాక్టు పనులకు చెల్లింపులు చేయుట జరుగును. **(2)** టెండర్లు ఎట్టి కారణం చూపి గానీ, చూపకుండా గానీ, రద్దు పరుచుటకు, వాయిదా వేయుటకు, తిరస్కరించుటకు గ్రామపంచాయితీకి పూర్తి అధికారము గలదు. **(3)** పూర్తి షరతులు, యితర వివరములు కార్యాలయ పనివేళలందు పంచాయితీ కార్యదర్శి వారిని సంప్రదించి తెలుసుకొనగలరు.

సం/- షేక్ సంసున్నిషా బేగం పంచాయితీ కార్యదర్శి, గ్రామపంచాయితీ, బి.పి.వి.కల్లాలు ఆనందపురం మండలం

సం/- కోన పైడిరాజు సర్పంచ్, గ్రామపంచాయితీ, బి.పి.వి.కల్లాలు, ఆనందపురం మండలం.

ఎస్‌సి కాలనీలో ఇళ్లకు మరుగుదొడ్లు నిర్మించండి



జోనల్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న మహిళలు

ప్రజాశక్తి-మధురవాడ : మరుగుదొడ్లు నిర్మించాలని కోరుతూ కొమ్మాది ఎస్‌సి.కాలనీ మహిళలు సోమవారం ప్రజాసంఘాల ఆధ్వర్యాన జివిఎంసి జోన్-2 కార్యాలయం వద్ద ధర్నాచేశారు. పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కాలనీ మహిళలు మాట్లాడుతూ, కొమ్మాది ఎస్‌సి.కాలనీ వద్ద, దేవిమెట్టకు వెళ్లే రహదారిలో 30 సంవత్సరాలుగా నివసిస్తున్నామని, తమకు కనీస సదుపాయాలు కల్పించలేదని ఆవేదన వ్యక్తంచేశారు. మరుగు దొడ్లు లేక తామంతా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. సిఐటియు మధురవాడ జోన్ ఉపాధ్యక్షులు డి.అప్పలరాజు మాట్లాడుతూ, మూడు దశాబ్దాలుగా నివసిస్తున్న దళితులకు కనీసం మరుగు దొడ్లు నిర్మించక పోవడం అన్యాయమన్నారు. తక్షణమే ప్రభుత్వం చర్యలు తీసుకొని వ్యక్తి గత మరుగుదొడ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. వీధి దీపాలు వెలగడం లేదని, ఎక్కువ కాంతి వచ్చే దీపాలు వెయ్యాలని, కాలువలు, రహదారులను నిర్మించాలని కోరారు. అనంతరం జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. పరిశీలించి మరుగుదొడ్లు నిర్మిస్తామని జోనల్ కమిషనర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.పైడితల్లి, ఐద్వా నాయకులు కె.పుష్ప, ఎస్.అప్పారావు, ఎం.ఆదిలక్ష్మి, ఎస్.పైడమ్మ పాల్గొన్నారు.

గణితం పరీక్షకు 99.5 శాతం హాజరు

ప్రజాశక్తి - ఆరిలోవ : సోమవారం జరిగిన పదోతరగతి గణితం పరీక్షకు 99.5 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారని జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 28,980 మంది విద్యార్థులు హాజరుకావలసి ఉండగా 28,851 మంది హాజరయ్యారని పేర్కొన్నారు. ఓపెన్ స్కూలు పదోతరగతి పరీక్షకు 15 కేంద్రాల్లో గణితం, భారతీయ సంస్కృతి, వారసత్వ పరీక్షకు 849 మందికి గాను 757 మంది హాజరయ్యారని తెలిపారు. జిల్లా అబ్జర్వర్ దేవానందరెడ్డి 4 పరీక్షా కేంద్రాలను, డిఇఒ 8 కేంద్రాలను సందర్శించినట్లు వివరించారు.

బాల్యవివాహాలపై అవగాహన

ప్రజాశక్తి - ఆరిలోవ : జివిఎంసి 13వ వార్డు పరిధి ఆరిలోవ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం బాల్య వివాహాలు, విద్యార్థుల డ్రాపౌట్స్ నివారణపై జివిఎంసి, ఐసిడిఎస్ ఆధ్వర్యాన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత, వార్డు టిడిపి అధ్యక్షకార్యదర్శులు పొత్రకండ ధర్మారావు, యల్లమిల్లి సురేష్, జిల్లా చైల్డ్ లీగల్ అధికారి హనిజ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పిఎఫ్ సొమ్ము జమచేయాలని వినతి

ప్రజాశక్తి -తగరపువలస : ఆధార్ కార్డులు లేని సమయంలో చిట్టివలస జ్యూట్ మిల్లులో మారు పేర్లతో చేరిన కార్మికులకు ప్రస్తుతం ఏర్పడిన సాంకేతిక పరమైన లోపాలను సరి చేసి పిఎఫ్ సొమ్ము జమచేయాలని కోరుతూ విశాఖ ఇపిఎఫ్ కమిషనర్‌కు సోమవారం వినతి పత్రం అందజేసినట్లు కాకాస నాయకులు దల్లి అప్పలరెడ్డి తెలిపారు. చిట్టివలస జ్యూట్ మిల్లు శాశ్వతంగా మూత పడినందున మారు పేర్లతో ఉన్న కార్మికులకు వివిధ రకాల బకాయిలు చెల్లింపులను వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దరఖాస్తులు చేసినా ఇప్పటికీ పింఛన్లు మంజూరు కాలేదన్నారు.

నేటి నుంచి రీ సర్వే

ప్రజాశక్తి -ఆనందపురం : ఆనందపురం మండలంలోని రెండు గ్రామాల్లో మంగళవారం నుండి రీ సర్వే జరుపుతామని తహశీల్దార్ శ్యామ్‌ప్రసాద్ తెలిపారు. ఉదయం 9:30 గంటలకు గిడిజాల, 11 గంటలకు కుసులవాడ గ్రామాల్లో సర్వే పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. రైతులందరూ సర్వేలో పాల్గొనాలని కోరారు.

విలేజ్ హెల్త్ క్లినిక్‌కు ఫర్నీచర్

ప్రజాశక్తి -తగరపువలస : భీమిలి మండలం చిప్పాడ దివీస్ సంస్థ ఆధ్వర్యాన రూ.90 వేలతో మూలకుద్దు పంచాయతీ పరిధిలో ఉన్న విలేజ్ హెల్త్ క్లినిక్‌కు ఔషధాలు భద్రపరిచే ఐరన్ బీరువా, మూడు సీట్లతో కూడిన కుర్చీలు, సేఫ్టీ గ్రిల్సు సోమవారం సమకూర్చారు. ఈ సందర్భంగా దివీస్ సిఎస్ఆర్ ఇన్‌ఛార్జి ఎ.శ్రీనివాస్ మాట్లాడుతూ, విలేజ్ హెల్త్ క్లినిక్‌కు వచ్చే రోగులకు పలు సౌకర్యాలు కల్పించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొయ్య రామకృష్ణ, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి.రవీంద్రనాయక్, వైద్యులు కల్యాణి, పంచాయతీ కార్యదర్శి పి.రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరం

ప్రజాశక్తి -పద్మనాభం : శంకర్ ఫౌండేషన్ హాస్పిటల్ సహకారాలతో జెడ్‌పి హైస్కూల్లో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. 75 మందిని పరీక్షించారు. 22 మందికి శస్త్రచికిత్సలు అవసరమని గుర్తించారు. శంకర్ ఫౌండేషన్ హాస్పిటల్లో ఆపరేషన్ చేయనున్నారు. కార్యక్రమంలో ఎ.రామ్‌ప్రసాద్, ఎంవి.సత్యసాయికుమార్, డి.అప్పలరాజు పాల్గొన్నారు.

గీతం వేదికగా నేషనల్ యూత్ పార్లమెంట్ ఫెస్టివల్



యూత్ పార్లమెంట్ ఫెస్టివల్‌లో మాట్లాడుతున్న అతిథులు

ప్రజాశక్తి-మధురవాడ : భారతదేశ అభివృద్ధికి యువ నాయకులను తీర్చిదిద్దే లక్ష్యంతో వికసిత్ భారత్ -2047లో భాగంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా సోమవారం నేషనల్ యూత్ పార్లమెంట్ ఫెస్టివల్ (ఎన్‌వైపిఎఫ్)-2025 ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని ఇ.రవికిరణ్ (ఇండియన్ రెవెన్యూ సర్వీసెస్) ప్రారంభించి మాట్లాడారు. యువతలో ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేయడంతో పాటు జాతీయ సమస్యలపై క్రమ శిక్షణతో కూడిన చర్చలను ప్రోత్సహించడం, విభిన్న అభిప్రాయాలను గౌరవించే సంస్కృతిని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. పార్లమెంటరీ విధానాలపై అవగాహన పెంచడం, సమర్థవంతమైన పౌరులుగా తీర్చిదిద్దడం, యువతను జాతీయ నిర్మాణంలో చురుకుగా పాల్గొనేలా ప్రేరేపించడం దీని ప్రధాన ఉద్దేశ్యంగా పెట్టుకోవాలన్నారు. నేషనల్ యూత్ పార్లమెంట్ కార్యక్రమానికి ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రంలో గీతం విద్యార్థి విభాగం డీన్ ప్రొఫెసర్ బాలకుమార్, ప్రొఫెసర్ హనీఫ్‌ద్దీన్, ఎన్‌విక్.డిప్యూటీ డైరెక్టర్ జి.నాగేశ్వరావు, వెంకట ఉజ్వల్, స్కూల్ ఆఫ్ జర్నలిజమ్ వైస్ చైర్మన్ ఎన్.నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి రైతు విభాగం జిల్లా అధ్యక్షునిగా అప్పలనాయుడు

ప్రజాశక్తి -ఆనందపురం: వైసిపి విశాఖ జిల్లా రైతు విభాగం అధ్యక్షునిగా ఆనందపురం మండలం బోని గ్రామానికి చెందిన బోని అప్పలనాయుడు నియమితులయ్యారు. అప్పలనాయుడు గత వైసిపి ప్రభుత్వ హయాంలో భీమిలి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా, ఎంపిటిసిగా, సర్పంచ్‌గా పనిచేశారు. ఈ సందర్భంగా అప్పలనాయుడు మాట్లాడుతూ, రైతుల సమస్యలను అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ పదవి రావడంపై పార్టీ అధ్యక్షులు జగన్మోహన్‌రెడ్డికి, జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్‌నాథ్‌కు, భీమిలి నియోజకవర్గం ఇన్‌ఛార్జి మజ్జి శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

పింఛన్లు మంజూరు చేయాలి

ప్రజాశక్తి- తగరపువలస : పింఛను మంజూరుకు దరఖాస్తు చేసిన చిట్టివలస జ్యూట్ మిల్లు కార్మికుల పేర్లను ఆన్‌లైన్ చేసేలా చర్యలు తీసుకోవాలని చిట్టివలస ప్రాంత ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ పెన్షనర్ల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు జ్యూట్ మిల్లు యాజమాన్య ప్రతినిధులను సోమవారం సంఘం నాయకులు కలిసి సోమవారం వినతిపత్రం అందజేశారు. పింఛను మంజూరు కోరుతూ సుమారు 300 నుంచి 350 మంది జ్యూట్ కార్మికులు, సిబ్బంది దాదాపు ఐదేళ్ల క్రితం దరఖాస్తు చేశారని, నేటికీ పింఛన్లు మంజూరు కాలేదని తెలిపారు. సర్వీస్ పూర్తి చేసి పింఛను అందుకోకుండానే అనేక మంది జ్యూట్ కార్మికులు చనిపోయారని పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో పెన్షనర్ల సంఘం అధ్యక్షులు కానూరు రాంబాబు, ప్రధాన కార్యదర్శి దామోదర బాబాజీ, సహాయ కార్యదర్శి మోర అప్పలరాజు, కోశాధికారి పంపాన సూర్యనారాయణ , సింగిడి అప్పారావు తదితరులు ఉన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-మధురవాడ : జివిఎంసి 7వ వార్డు పరిధి దుర్గానగర్ కాలనీ పార్కు అభివృద్ధికి వార్డు కార్పొరేటర్ పిళ్లా మంగమ్మ సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, జివిఎంసి రూ.37లక్షలతో పార్కు అభివృద్ధితో పాటు అంతర్గత రహదారుల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. కాలనీలో మరికొన్ని పనులను దశల వారిగా చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కానూరి అచ్యుత్, మామిడి దుర్గారావు, నాగోతి సూర్య ప్రకాష్, నాగోతి నరసింహనాయుడు, పిళ్లా శ్రీను, పేకేటి శ్రీను, పోతిన తిరుమలరావు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-వేపగుంట : జివిఎంసి 93వ వార్డులో రూ.2.69 కోట్లతో అభివృద్ధి పనులకు పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు, వార్డు కార్పొరేటర్ రాపర్తి కన్నా సోమవారం శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నాణ్యతా ప్రమాణాలతో వార్డులో పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇంకా ఎమైనా పనులు ఉంటే ప్రతిపాదనలు తయారుచెయ్యాలని కార్పొరేటర్ రాపర్తి కన్నాకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఆనంద్, జోనల్ కమిషనర్ హైమావతి, ఇఇ చిరంజీవి, మాజీ కార్పొరేటర్ రాపర్తి శైలజ, గంగావరపులు తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

గాయపడిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి- ములగాడ : మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిధి మారుతి సర్కిల్ రోడ్డులో ప్రమాదంలో గాయపడిన జార్ఖండ్‌కు చెందిన వ్యక్తి చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందాడని ఎస్ఐ శ్యామలరావు తెలిపారు. మల్కాపురం పోలీసుల కథనం ప్రకారం... కాన్వెంట్ జంక్షన్ నుంచి మారుతి సర్కిల్ వెళ్లే మార్గంలో శనివారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో ఆగి ఉన్న భారీ టిప్పర్‌ను వెనుక నుంచి లారీ ఢీకొనడంతో డ్రైవర్ బీరేంద్రసింగ్ (41) తీవ్ర గాయాలయ్యాయి. డ్రైవర్ క్యాబిన్ పూర్తిగా ధ్వంసమైంది. క్షతగాత్రున్ని విశాఖపట్నంలోని ఆయుష్మాన్ ఆసుపత్రికి తరలించారు. ప్రమాద తీవ్రతను బాధితుని కుటుంబ సభ్యులకు తెలియపరచి చికిత్స కొనసాగించారు. అయినా ఫలితంలేకపోయింది. చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం మృతిచెందాడని స్టేషన్ ఎస్‌హెచ్‌ఒ ఎస్.విద్యాసాగర్ తెలిపారు. మృతునికి పాప, బాబు ఉన్నారు. ఎస్ఐ శ్యామలరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

సహ చట్టం జిల్లా అధ్యక్షునిగా బొత్స రాము

ప్రజాశక్తి-ఆనందపురం : విశాఖ జిల్లా సమాచార హక్కు చట్టం అధ్యక్షునిగా ఆనందపురం మండలం శొంఠ్యాం నీళ్ల కుండీల జంక్షన్‌కు చెందిన బొత్స రాము నియమితులయ్యారు. ఈ మేరకు ప్రజాసంకల్ప వేదిక జాతీయ అధ్యక్షుడు మదిర రంగసాయిరెడ్డి నుండి నియామక పత్రం అందుకున్నారు. కార్యదర్శులుగా గొలజాన అప్పలరాజు, లెంక అప్పారావు, సంయుక్త కార్యదర్శిగా ఎంఎఎన్ పాత్రుడు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పువ్వాడ సత్యనారాయణ గుప్తా, యాంటీ కరప్షన్ జిల్లా అధ్యక్షునిగా మజ్జి అప్పలరాజు నియమితులయ్యారు. ఈ సందర్భంగా బొత్స రాము మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టంపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పిస్తామన్నారు.



నియామకపత్రం అందుకుంటున్న బొత్స రాము

గ్రామ పంచాయతీ కార్యాలయం - రోలుగుంట

రేఖా నెం. 09/2025 టెండరు ప్రకటన తేదీ.22-03-2025

అనకాపల్లి జిల్లా, రోలుగుంట మండలం, రోలుగుంట గ్రామపంచాయితీ 2025-26 ఆర్థిక సంవత్సరమునకు ఈ దిగువ షెడ్యూలు దాఖల వరుస నెంబరు గల రోజువారి మార్కెట్ నందు ఆశీలు వసూలు చేసుకొను హక్కునకు మరియు చెట్ల ఫలసాయం పొందే హక్కు బహిరంగ వేలం పాట మరియు టెండరు తేదీ 26-03-2025 బుధవారం ఉదయం 10 గంటల నుండి 1.00 గంటలు వరకు వేలం పాట జరుపబడును మరియు టెండరు మధ్యాహ్నం 2.00 గంటలకు టెండరు స్వీకరించి సాయంత్రం 5.00 గంటలకు టెండరు ఖరారు చేయబడును. సదరు బహిరంగ వేలం పాటలు, టెండరు ఈ దిగువ సంతకదారునిచే గాని వారి అనుమతి పొందిన వారి చేతగాని వేలంపాటలు నిర్వహించబడును.

వ. నెం.	పని వివరములు	చెల్లించవలసిన ధరావత్తు మొత్తం
1.	రోలుగుంట గ్రామపంచాయతీ రోజువారి మార్కెట్ 2025-26 ఆర్థిక సంవత్సరంకు ఆశీలు వసూలు చేసుకునే హక్కుకు గాను వేలంపాటలో పాల్గొన్న వారు చెల్లించవలసిన ధరావత్తు రూ. 25,000/- చెల్లించవలెను. రోలుగుంట గ్రామపంచాయితీ చెట్లు ఫలసాయం పొందే హక్కుగాను వేలంపాటలు పాల్గొన్నవారు చెల్లించవలసిన ధరావత్తు 3,000	రూ 25,000/- రూ.3,000
2.	రోలుగుంట గ్రామపంచాయతీ 2025-26 ఆర్థిక సంవత్సరానికి పారిశుధ్య పనిపాట్లు చేయుటకు సిబ్బందిని సప్లై చేయుటకు మరియు త్రాగునీరు సరఫరా చేసే సిబ్బందిని సప్లై చేయుటకు వీధిలైట్లు నిర్వహణ సిబ్బంది సప్లై చేయుటకు మరియు ఆఫీసు పనులు చేసే సిబ్బందిని సప్లై చేయుటకు టెండర్‌దారులు చెల్లించవలసిన ధరావత్తు	రూ. 2,000/-

షరతులు: (1) బహిరంగ వేలం పాటలో పాల్గొని వారు గ్రామపంచాయితీకి ఎటువంటి బకాయి ఉన్నఎడల వేలంపాటలో టెండరు వేయుటలో పాలగ్గొనుటకు అనర్హులు. (2) గ్రామ పంచాయతీ నిర్ణయించిన బైలా ప్రకారం మాత్రమే పాటదారులు ఆశీలు వసూలు చేయవలెను. (3) పై పాటలు ఏ సమయంలోనైనా రద్దు చేయడం గాని వాయిదా వేయటం గాని ఈ దిగువ సంతకం అధికారం కలదు.

సం/- ఎం.రాజశేఖర్, పంచాయితీ కార్యదర్శి,
రోలుగుంట గ్రామపంచాయితీ - రోలుగుంట మండలం



ర్యాలీలో పాల్గొన్న కార్మికులు

కార్మికులపై కేసులు ఎత్తివేయాలి

ప్రజాశక్తి -గోపాలపట్నం : ఆరుగురిపై పెట్టిన పోలీస్ కేసును ఉపసంహరించుకోవాలని, కార్మికులు ఇప్పటికే కష్టపడి పనిచేసిన ఓవర్ టైమ్‌కు పేమెంట్‌ను చెల్లించాలని ఎన్ఎడి సిఐ యూనియన్ ఆధ్వర్యాన చేపట్టిన నిరసన దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ మేరకు సోమవారం ఎన్ఎడి మెయిన్ గేటు నుంచి సాకేతపురం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్మికులు భారీ ఎత్తున పాల్గొన్నారు. 36 మంది సస్పెండ్ అయిన కార్మికులను 90 రోజుల పోరాట ఫలితంగా విధుల్లోకి తీసుకున్నారని ఎన్ఎడి సిఐ యూనియన్ ప్రధాన కార్యదర్శి రుత్తల శ్రీనివాస్ తెలిపారు. కార్మికులు కష్టపడి పనిచేసిన ఓటీకు పేమెంట్ చేసే వరకు ఈ నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయని స్పష్టంచేశారు. కార్మికుల కష్టాన్ని దోచుకుంటామంటే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ఈ నెల 26వ తేదీ నుంచి సత్యాగ్రహ దీక్ష శిబిరంలో ప్రతిరోజు సాయంత్రం నిరసన కార్యక్రమాలను చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రెసిడెంట్ సూకరాజు, వర్క్స్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు.

టిడ్కో లబ్ధిదారులందరికీ సేల్ డీడ్‌లు

ప్రజాశక్తి -గాజువాక : టిడ్కో లబ్ధిదారులందరికీ సేల్ డీడ్‌లు అందజేస్తామని జివిఎంసి గాజువాక జోనల్ కమిషనర్ శేషాద్రి హామీ ఇచ్చారు. టిడ్కో లబ్ధిదారుల సమస్యలపై సిపిఐ ఆధ్వర్యాన సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ గాజువాక నియోజకవర్గ కార్యదర్శి కసిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ, టిడ్కో గృహ లబ్ధిదారుల సమస్యలపై సిపిఐ పోరు సాగిస్తోందన్నారు. అనంతరం సిపిఐ ప్రతినిధి వర్గం టిడ్కో లబ్ధిదారులతో కలిసి జోనల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. జోనల్ కమిషనర్‌ను కలిసిన వారిలో కసిరెడ్డి సత్యనారాయణ, పి.అప్పలరాజు, భాస్కరరావు, తిరుమలరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

27 నుంచి జాతీయ నాటకోత్సవాలు

ప్రజాశక్తి-సీతమ్మధార : అంతర్జాతీయ నాటక దినోత్సవాలను పురస్కరించుకొని 'లీడర్ విశాఖ జాతీయ నాటకోత్సవాలు-2025'ను పిఠాపురం కాలనీలోని కళాభారతిలో ఈ నెల 27, 28, 29 తేదీల్లో నిర్వహించనున్నట్లు రైటర్స్ అకాడమీ ఛైర్మన్ వీవీ.రమణమూర్తి తెలిపారు. సోమవారం పౌర గ్రంథాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో నాటకాల పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం రమణమూర్తి మాట్లాడుతూ, రెండు తెలుగు రాష్ట్రాలకు అంతర్జాతీయ స్థాయిలో పేరు వచ్చేలా లీడర్ విశాఖ జాతీయ నాటకోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 27న గుజరాత్‌కు చెందిన రచయిత అర్పిల్ దాగత్ దర్శకత్వంలో 'బటెం' నాటకం, 28న అరుణాచల్‌ప్రదేశ్‌కు చెందిన రికెన్ న్గోముల్ దర్శకత్వం వహించిన 'ద సేల్ ఆఫ్ లైఫ్' ప్రదర్శన, 29న కేరళకు చెందిన మలయాళ దర్శకులు హిస్సం టోంబో దర్శకత్వం వహించిన 'ద టైగర్ మ్యాన్' ప్రదర్శించనున్నట్లు వివరించారు. నాటకాలను తిలకించడానికి ఉచిత పాస్‌లు కావలసినవారు నాంచారయ్య (9849414758), మేడ మస్తాన్‌రెడ్డి (9676040165), ఫణి స్వామి (8639445706)ని సంప్రదించాలని సూచించారు. సమావేశంలో రిటైర్డ్ ఎయు ఫిజిక్స్ ప్రొఫెసర్ కెవిఎల్‌డి.ప్రసాద్, రసజ్ఞ వేదిక అధ్యక్షులు డాక్టర్ వేమలి త్రినాథరావు, ప్రముఖ నాటక దర్శకులు చలసాని కృష్ణప్రసాద్, ప్రముఖ నటి రచయిత్రి రాధారాణి, నవరస మూర్తి, చిన సూర్యారావు, డిఆర్.కిరణ్, విండీస్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రాంగణ నియామకాల్లో 46 మంది ఎంపిక

ప్రజాశక్తి-వేపగుంట: గోపాలపట్నం సమీపంలోని ఆళ్వార్‌దాస్ పాలిటెక్నిక్ కళాశాలలో తమిళనాడుకు చెందిన మద్రాస్ ఇంజినీరింగ్ ఇండస్ట్రీస్ ప్రాంగణ ఎంపికలను నిర్వహించింది. ఆళ్వార్ దాస్ పాలిటెక్నిక్, ఆళ్వార్ దాస్ డిగ్రీ, పీజీ కాలేజీ, ఆళ్వార్ పాలిటెక్నిక్ గాజువాక, వివిధ కళాశాలల నుంచి 370 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ ప్రాంగణ నియామకంలో మొత్తం 87 మంది ఎంపిక కాగా, అందులో ఆళ్వార్ దాస్ క్యాంపస్ నుండి 46 మంది డిప్లమో, డిగ్రీ విద్యార్థులు ఎంపికైనట్లు ఎంఇఐ సంస్థ మేనేజర్ తిరుపతిరావు ప్రకటించారు. ఎంపికైన వారందరికీ ఆఫర్ లెటర్లు అందజేశారు. కోర్సు పూర్తయిన వెంటనే వీరంతా తమిళనాడులోని ఎంఇఐ ఫ్యాక్టరీలలో విధులకు జులై నుండి హాజరుకావాలని తెలిపారు. ఎంపికైన వారికి ఆళ్వార్ దాస్ గ్రూప్ సెక్రటరీ డాక్టర్ ఎస్‌విహెచ్.రాజేంద్ర, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుంకరి రాహుల్, ఆళ్వార్ దాస్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

ఇళ్లు, స్థలాలు, పింఛన్లపై ఏకరువు

సిపిఎం ప్రజా చైతన్యయాత్ర దృష్టికి పలు సమస్యలు


వివేకానందనగర్‌లో సమస్యలు తెలుసుకుంటున్న జగ్గునాయుడు

తగరపువలస : జివిఎంసి ఒకటో వార్డు కొత్తపేట పరిధి జ్యూట్ కార్మికవాడలో సిపిఎం భీమిలి జోన్ కమిటీ ఆధ్వర్యాన ప్రజా చైతన్య యాత్ర నిర్వహించారు. అర్హత ఉన్నప్పటికీ గత ప్రభుత్వ హయంలో తమకు ఇళ్లు మంజూరు కాలేదని కొందరు, ఇళ్లు మంజూరై రూ.35 వేలు కట్టించుకున్నా ఇళ్లు ఇవ్వలేదని మరి కొందరు, పట్టాలిచ్చి స్థలాలు చూపించలేదని ఇంకొందరు సిపిఎం నాయకుల ఎదుట వాపోయారు. ఏళ్ల గడుస్తున్నా పింఛన్లు మంజూరు చేయలేదని పలువురు వృద్ధులు, వితంతువులు, వికలాంగులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జోన్ కార్యదర్శి ఆర్ఎస్ఎన్.మూర్తి, నాయకులు రవ్వ నరసింగరావు, ఎస్.అప్పలనాయుడు, రీసు నరసింగరావు, జోగ వెంకటరావు, జి.నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

కంచరపాలెం : జివిఎంసి 54 వార్డు పరిధి వివేకానంద నగర్‌లో సిపిఎం నాయకులు ఇంటింటి సర్వే నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు హాజరై ప్రజల సమస్యలనడిగి తెలుసుకున్నారు. సొంత ఇల్లు, పెన్షన్లు, విద్యుత్ ఛార్జీల పెంపు, బోరు మరమ్మత్తులు, ప్రభుత్వ పథకాలు అమలు సమస్యలను ప్రజలు సిపిఎం నాయకుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.పద్మ, జోన్ కార్యదర్శి బి.ఈశ్వరమ్మ, నాయకులు ఒమ్మి అప్పారావు, సింహాచలం, రాజు, నాయిని బాబు, ఈశ్వరరావు, సోమేశ్వరరావు, వెంకటరావు, రవి తదితరులు పాల్గొన్నారు.


కొత్తపేట ప్రజా చైతన్య యాత్రలో మూర్తి తదితరులు


చోడవరంలో సమస్యలపై సర్వే చేస్తున్న సిపిఎం నాయకులు

కోటవీధిలో ప్రజా చైతన్య యాత్ర

చోడవరం : సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో కోటవీధిలో ప్రజా చైతన్య యాత్రలో భాగంగా స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలువల్లో పూడిక తీయకపోవడం, తాగునీటి సమస్యలను స్థానికులు నాయకులు దృష్టికి తీసుకొచ్చారు. కరెంటు స్తంభం లేదని స్తంభం వేయాలని కోరారు. ఈ సమస్యలపై మంగళవారం సచివాలయాల దగ్గర సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ నాయకులు గూనూరు వరలక్ష్మి తెలిపారు.

పాత గాజువాకలో సబ్‌వే నిర్మించాలి


జోనల్ కమిషనర్ శేషాద్రికి వినతి పత్రం అందిస్తున్న ఎం.వెంకటేశ్వరరావు, వార్నా నివాస్ నాయకులు

ప్రజాశక్తి -గాజువాక : పాత గాజువాక జంక్షన్‌లో సబ్‌వే నిర్మించాలని కోరుతూ గాజువాక జోనల్ కమిషనర్ బి.శేషాద్రికి వార్నానివాస్ నాయకులు కె.కిరీటం, ఎం.వెంకటేశ్వరరావు, తిరునాథస్వామి, కెవి.రమణ సోమవారం వినతి పత్రం అందజేశారు. పాత గాజువాక జంక్షన్ నుంచి అగనంపూడి వరకు సర్వీస్ రోడ్డు ఏర్పాటుచేయాలని, కుంచమాంబ కాలనీ నుండి తోకాడ సమైక్ అపార్ట్మెంట్ వరకు అప్రోచ్ రోడ్ వేసి, కాలువలు నిర్మించాలని, పెంచిన ఆస్తి పన్నులు తగ్గించాలని కోరారు.

తోకాడ సమైక్య అపార్ట్‌మెంట్‌లో 305 ఫ్లాట్లకు అనాథరైజ్డ్ పెనాల్టీ రద్దుచేయాలని కోరుతూ జోనల్ కమిషనర్‌కు తోకాడ సమైక్య అపార్ట్మెంట్ ఉపాధ్యక్షులు ఎం.వెంకటేశ్వరరావు వినతిపత్రం అందజేశారు. స్టెప్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా అపార్ట్‌మెంట్ నిర్మాణం జరిగిందని తెలిపారు.

అప్పట్లో జివిఎంసి అన్ని అనుమతులతోపాటు, ఆక్యుపెన్సీసర్టిఫికెట్ కూడా ఇచ్చిందని తెలిపారు. కానీ అనాథరైజ్డ్ ఫ్లాట్‌గా ఉందని, తక్షణమే దాని రద్దు చేయాలని 2022 సంవత్సరం మార్చి 17వ తేదీన ఫిర్యాదుచేసినా ఇంతవరకు సమస్య పరిష్కారం కాలేదన్నారు. దీనికి సంబంధించిన అన్ని డాక్యుమెంట్లు అందజేశారు.

విద్యార్థుల కేంద్రంగా బోధన

ప్రజాశక్తి -ములగాడ : విద్యార్థుల కేంద్రంగా బోధనా పద్ధతులను అధ్యాపకులు అనుసరించాలని ఆంధ్ర విశ్వవిద్యాలయ రెక్టార్ ఆచార్య ఎన్.కిషోర్‌బాబు పేర్కొన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ అటానమస్ కళాశాలలో సోమవారం నిర్వహించిన అకడమిక్ కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉన్నత విద్యలో విలువలకు, నైపుణ్యాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సమావేశంలో ఆంధ్ర విశ్వవిద్యాలయ గణిత శాస్త్ర అధ్యాపకులు ఆచార్య నానాజీ, విజ్ఞాన్ ఇనిస్టిట్యూట్ ప్రతినిధి ఆర్.సుందరరామం, సెయింట్ ఆన్స్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ శంభుదత్తా, హెచ్‌పిసిఎల్ మానవ వనరుల విభాగ మేనేజర్ భారతి మాట్లాడారు. అతిథులను కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా సత్కరించారు. అటానమస్ కళాశాల నివేదికను ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి నివేదించారు. సమావేశంలో అధ్యాపకులు, అకడమిక్ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి -గోపాలపట్నం : జివిఎంసి 92వ వార్డు పరిధి వెంకటాపురంలో ఎల్‌జి ఇండియా సిఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యాన ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ప్రభుత్వ విప్ గణబాబు శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన ఎల్‌జి పాలిమర్స్ యాజమాన్యానికి, ఇండస్ హాస్పిటల్ ప్రతినిధులకు, డాక్టర్లకు ధన్యవాదాలు తెలిపారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

నేలకొరిగిన వృక్షాలు


పనులను దగ్గరుండి చేయిస్తున్న కార్పొరేటర్ గల్లా చిన్న

ప్రజాశక్తి -యంత్రాంగం

ములగాడ : జివిఎంసి 63వ వార్డు పరిధి జయేంద్ర కాలనీ ప్రధాన మార్గంలో గత కొన్నేళ్లుగా ఉన్న భారీ వృక్షం సోమవారం ఉదయం నేలకొరిగింది. వృక్షం పడిపోయే సమయంలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ తీగలకు వృక్షం తగలడం వల్ల షార్ట్ సర్క్యూట్ అయి ట్రాన్స్‌ఫార్మర్ ట్రిప్ అయింది. రోడ్డు మధ్యలో చెట్టు పడిపోవడంతో బస్సులు, వాహనదారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. స్థానిక కార్పొరేటర్ గల్లా చిన్నకు సమాచారం ఇవ్వడంతో ఆయన ఘటనా స్థలానికి చేరుకొని హార్టికల్చర్, శానిటేషన్ సిబ్బంది, విద్యుత్ అధికారులతో సమీక్షించారు. హుటాహుటిన వృక్షాన్ని తొలగించే పనులు చేపట్టారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా గంటల వ్యవధిలోనే పనులను పూర్తి చేసినందుకు వార్డ్ కార్పొరేటర్‌కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. వృక్షాన్ని తొలగించిన వెంటనే విద్యుత్ పనులు చేపట్టారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ రమేష్ పాల్గొన్నారు

కారుపై కూలిన చెట్టు

సీతమ్మధార : అక్కయ్యపాలెం మెయిన్ రోడ్డులో సోమవారం మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో చెట్టు కూలిపోయింది. అదే సమయంలో అక్కయ్యపాలెం పెట్రోల్ బంకు వైపు నుంచి దొండపర్తి వైపు వెళ్తున్న కారుపై కూలిపోయింది. ప్రమాదాన్ని పసిగట్టిన డ్రైవర్, కారులో ఉన్న మరో ఇద్దరూ వెంటనే ఆపి బయటకు వచ్చేశారు. దీంతో ప్రాణాపాయం తప్పింది. కారు ముందు భాగం ధ్వంసమైంది. నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్డులో ఈ ప్రమాదం వల్ల రాకపోకలకు తీవ్ర అవరోధం కలిగింది. ఉద్యానవన శాఖ అధికారులు చెట్టును తొలగించే పనులు చేపట్టారు.


కారుపై కూలిన చెట్టు


రోడ్డుపై పేరుకుపోయిన చెత్త

పేరుకుపోయిన చెత్త

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి 27 వార్డు పరిధి ఆంజనేయస్వామి గుడి ఎదురుగా చెత్త వారం రోజులుగా పేరుకుపోయింది. రోడ్డుకిరువైపులా చెత్త ఉండడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. జివిఎంసి అధికారులు స్పందించి చెత్తను తొలగించాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.

పలు సమస్యలపై కలెక్టరేట్ వద్ద ఆందోళనలు



కలెక్టరేట్ వద్ద ఆందోళన చేస్తున్న అనకాపల్లి-అచ్యుతాపురం రోడ్డు విస్తరణ నిర్వాసితులు

ప్రజాశక్తి-అనకాపల్లి

జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద పలు సమస్యలపై సోమవారం ఆందోళన కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కారం వేదికలో కలెక్టర్‌కు వినతిపత్రాలు అందజేశారు.

అనకాపల్లి-అచ్యుతాపురం రోడ్డు విస్తరణ నిర్వాసితుల సమస్యలపై..

అనకాపల్లి : అనకాపల్లి నుండి అచ్యుతాపురం రోడ్డు విస్తరణకు సంబంధించి నిర్వాసితులకు పరిహారం చెల్లించిన తరువాతే పనులు చేపట్టాలని కోరుతూ నిర్వాసితులు సోమవారం కలెక్టరేట్ వద్ద ప్లకార్డులతో ఆందోళన నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రోడ్డు నిర్వాసితుల బాధితుల సంఘం నాయకులు మాట్లాడుతూ తమకు పరిహారంపై స్పష్టత లేకుండానే అధికారులు, ప్రజా ప్రతినిధులు రోడ్డు విస్తరణ పనులకు మార్చి 31న మంత్రి లోకేష్ శంకుస్థాపన చేయనున్నట్లు ప్రకటించడంతో నిర్వాసితుల్లో ఆందోళన నెలకొందని పేర్కొన్నారు. ఇప్పటికీ ఇల్లు, షాపులు కోల్పోతున్న వాటికి విలువను కట్టలేదని, పునరావాసం కోసం చర్చించలేదని, ఇటుంటి సమయంలో పనులు ప్రారంభిస్తే తమకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత మార్కెట్ ధర, 2013 భూ సేకరణ చట్ట ప్రకారం నిర్వాసితులకు నష్టపరిహారం, పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామసభలు జరపకుండా ఏకపక్షంగా టిడిఆర్ బాండ్లు ఇస్తామని ప్రకటించడం సరికాదని, నష్టపరిహారం సొమ్ము నేరుగా బ్యాంక్ ఖాతా వేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలన చేసి నిర్వాసితులకు తగు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రోడ్డు నిర్వాసితుల బాధితుల సంఘం కన్వీనర్ ఎస్. బ్రహ్మాజీ, రొంగలి రాము, కె రామ సదాశివరావు, కర్రి అప్పారావు, బుద్ధ రంగారావు, ఆడారి అచ్చం నాయుడు, సూరిశెట్టి చూడామణి, కాండ్రేగుల సూర్యనారాయణ, రమణాజీ, రాజారావు, భీమరశెట్టి శ్రీను, ఆడారి శివ, ఆడారి రామకష్ణ, సాయి కష్ణ తదితరులు పాల్గొన్నారు.

దగ్ధమైన జీడి తోటలకు నష్టపరిహారం ఇప్పించాలని...

అనకాపల్లి : జిల్లాలోని బుచ్చయ్యపేట మండలం, ఎల్‌బిపి అగ్రహారం రెవెన్యూ పరిధిలో 20 కుటుంబాలకు చెందిన సుమారు 40 ఎకరాలు జీడీ తోటలు ఈనెల 20న అగ్నిప్రమాదంలో దగ్ధమయ్యాయని, వాటికి నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్ వద్ద బాధిత రైతులు నిరసన తెలిపారు. అనంతరం పబ్లిక్ గ్రీవెన్స్‌లో జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వివి శ్రీనివాసరావు మాట్లాడుతూ 20 సంవత్సరాలు నుండి ఈ జీడి పంటపై అధారపడి జీవిస్తున్న ఎస్‌సి, బిసి తరగతుల వారికి ప్రత్యామ్నాయ ఆదాయ వనరులు లేవని, అందువల్ల నష్టపోయిన జీడీ రైతులకు తగిన పరిహారం ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జీడి రైతులు కె వరహాల బాబు, వెంకయ్య, గోవిందు తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న జీడిమామిడి రైతులు

వికలాంగులకు యుడిఐడి నమోదు చేయాలని...

అనకాపల్లి : అనకాపల్లి ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రిలో వికలాంగులకు యుడిఐడి నమోదు ప్రక్రియ చేపట్టాలని, అందుకు తగిన వసతులు ఆసుపత్రిలో కల్పించాలని కోరుతూ సోమవారం విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు పాత్రపల్లి వీరు యాదవ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం డిఎల్డిఓ మంజులవాణికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో వికలాంగులు పాల్గొన్నారు.

భూములు కాజేసిన వారిపై చర్యలు తీసుకోవాలని...

కశింకోట : రైతుల భూములను కాజేసినవారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎపి గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా కన్వీనర్ కోన లక్ష్మణ, వాయి బోయిన శేఖర్ యాదవ్ ఆధ్వర్యాన కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేశారు. కశింకోట మండలం జమ్మాదులపాలెం గ్రామంలో పాసిలి శివ సత్యనారాయణ, కరక వెంకట అప్పారావు, బొట్టా నాగరాజు, కరక తాతబాబు, కరక సత్తిబాబు అనే రైతులు సర్వే నెంబర్ 16/1.23, సర్వేనెంబర్ 13లో 40 సెంట్లు భూమిని గత ప్రభుత్వంలో 2022లో తమ భూమలను గ్రామానికి చెందిన నాయకుల పేరుతో పాసుబుక్‌లు ఇచ్చారని తెలిపారు. దీనిపై జిల్లా కలెక్టర్ విచారణ చేసి సంబంధించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.



వినతిపత్రం ఇస్తున్న టిడ్కో గృహా సముదాయం మహిళలు

టిడ్కో గృహాలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ధర్నా

ప్రజాశక్తి-పరవాడ : మండలంలోని గొర్లివానిపాలెం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న టిడ్కో గృహాల్లో నివసిస్తున్న ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని కాలనీలో నివసిస్తున్న వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎంపీడీవో కార్యాలయం వద్ద అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో ధర్మారావుకు, తహశీల్దారు అంబేద్కర్‌కు వినతి పత్రం సమర్పించారు. కొత్త పెన్షన్లు, రేషన్ కార్డులు ఇవ్వాలని, చెత్త బండిని ఏర్పాటు చేయాలని, వీధిలలో సీసీ కెమెరా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు టి స్వరమ్మ, టీ అన్నపూర్ణ, బంగారమ్మ, జి లక్ష్మి, ఎస్ లక్ష్మి, ఆర్ సునీత, లక్ష్మి, కె అంబర్థం, షేక్ హుస్మిత్ బేగం, కే లక్ష్మి, డి లక్ష్మి, డి రాంబాబు, ఎస్ కనకమాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పారా టేబుల్ టెన్నిస్ పోటీల్లో తేజస్విని సత్తా

ప్రజాశక్తి-అనకాపల్లి డెస్క్ : జాతీయస్థాయి పారా టేబుల్ టెన్నిస్ పోటీల్లో దేవరాపల్లి గ్రామానికి చెందిన గుల్లేపల్లి తేజస్విని కాంస్య పతకాన్ని సాధించింది. కొమ్మాది నవోదయ విద్యాలయంలో 9వ తరగతి చదువుతున్న తేజస్విని, హైదరాబాద్ జోనల్ స్కూల్లో క్రీడల్లో తర్ఫీదు పొందుతుంది. ఈ నేపథ్యంలో ఈ నెల 17 నుంచి 19 వరకు గుజరాత్‌లో జరిగిన జాతీయస్థాయి పారా టేబుల్ టెన్నిస్ పోటీల్లో పతకాన్ని సాధించిందని బాలిక తండ్రి గుల్లిపల్లి అర్జునరావు తెలిపారు. క్రీడల్లో రాణిస్తున్న తేజస్వినిని మండలంలోని పలువురు అభినందిస్తున్నారు.

సైతాన్ కాలువలో పూడిక తీత

ప్రజాశక్తి-అచ్యుతాపురం : ఏషియన్ పెయింట్స్ పరిశ్రమ సిఎస్ఆర్ నిధులు రూ.2,70,000తో కొండకర్ల ఆవ కాలువ నుంచి తిమ్మరాజుపేట మీదుగా పెదపాడు వరకు సైతాన్ కాలువలో పూడిక తీత పనులు చేపట్టారు. గత వారం రోజులుగా కాలువ పూడిక తీత పనులను జెసిబి సహాయంతో చేస్తున్నారు. కాలువలో పేరుకుపోయిన చెత్త చెదారం, పిచ్చి మొక్కలను తొలగిస్తున్నారు. తొలగించిన వ్యర్థ పదార్థాలు పిచ్చి మొక్కలను ట్రాక్టర్లతో దూర ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఈ పనులు చేపట్టడం వలన రెండు గ్రామాలకు చెందిన 100 ఎకరాలు విస్తీర్ణంలో ఆయకట్టు భూములకు సాగునీరు ప్రవహిస్తుందని రైతులు ఆశిస్తున్నారు. కాలువ పూడిక తీత పనులను మాజీ జడ్పిటిసి సభ్యులు జనపరెడ్డి శ్రీనివాసరావు పర్యవేక్షిస్తున్నారు.

రైల్వే ట్రాక్‌ను దిట్టపరుస్తున్నాం

ప్రజాశక్తి-యలమంచిలి : కాలానుగుణంగా జరిగే వాతావరణ మార్పులకు రైల్వే ట్రాక్‌లు సంకోచ, వ్యాకోచాలకు గురౌతుంటాయని, వాటిని ఎప్పటికప్పుడు గమనిస్తూ సరిచేయడం విధి నిర్వహణలో భాగమని తుని - యలమంచిలి ట్రాక్ ఇనస్పెక్టర్ కుమార్ వివరించారు. సోమవారం యలమంచిలి పరిధితోని ఎర్రవరం అండర్ పాస్ సమీపంలో జరుగుతున్న రైల్వే ట్రాక్ పనుల గురించి అయన్ని ప్రశ్నించగా వేసవిలో వర్షాలకు ముందు ట్రాక్‌ను పరిశీలించి రిపేరు చేయడం సర్వసాధారణమేనని తెలిపారు. పట్టాల కిందగల కంకర వేసవిలో గులక బారుతుందని దాని మూలంగా రైలు పట్టాలపై వెళ్తున్నప్పుడు కిందకు మీదకు ఎక్కువ జంప్‌కు గురౌతాయని తెలిపారు. దాన్ని నివారించడానికి పట్టాల కిందగల కంకరను దిట్టపరుస్తామన్నారు. కొన్ని చోట్ల మట్టిపేరుకుపోయిన కంకరను తొలగించి కొత్త కంకర వేయడం జరుగుతుందన్నారు. గతంలో ఈ పనులు చేయడానికి వందలాది మంది కార్మికుల్ని నియమించేవారమని, ఇప్పుడు ఆధునిక యంత్రాలతో పది మంది ఉద్యోగులతోనే పనులు పూర్తవుతున్నాయని చెప్పారు. ట్రాక్ ఇంజనీర్లు, విద్యుత్ ఇంజనీర్లు ఈ పనులు చేశారు.

నేడు విద్యుత్ అంతరాయం

ప్రజాశక్తి - బుచ్చయ్యపేట : మండలంలోని రాజాం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో 24 గంటల విద్యుత్ సరఫరా కోసం విద్యుత్ స్థంబాలు వేస్తున్నందున మంగళవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏఈ సోమరాజు తెలిపారు. రాజాం సబ్ స్టేషన్ పరిధిలో వున్న అన్ని గ్రామాల్లో మంగళవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటలకు వరకు కరెంట్‌ను నిలిపి వేస్తామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

వాకపల్లిలో శతాధిక వృద్ధురాలి మృతి



సింహాచలమ్మ (ఫైల్‌ఫొటో)

ప్రజాశక్తి- అనకాపల్లి డెస్క్ : మండలంలోని వాకపల్లి గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు సబ్బవరపు సింహాచలమ్మ (106) ఆదివారం తుది శ్వాస విడిచారు. ఈమెకు ఏడుగురు సంతానం కాగా, అందులో ఆరుగురు కుమార్తులు, ఒక కుమారుడు. సింహాచలమ్మ చనిపోయే వరకు ఆరోగ్యకరమైన జీవనాన్ని గడుపుతూ తను పనులు తానే చేసుకుంటూ చలాకీగా ఉండేవారని స్థానికులు చెప్పారు. సింహాచలమ్మ 1994లో వాకపల్లి సర్పంచ్‌గా పనిచేశారు. సోమవారం గ్రామంలో సింహాచలమ్మ అంత్యక్రియం జరిగాయి.

పి4 సర్వేను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-పరవాడ : గ్రేటర్ విశాఖ 79వ వార్డు పరిధి ప్రశాంతి నగర్ సచివాలయంలో పి4 వార్డు సభ సోమవారం జరిగినది. ఇందులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ మాట్లాడుతూ పేదవాన్ని ఉన్నత స్థాయికి తెచ్చేందుకు ఈ పి4 చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. ఎవరైనా ఆ జాబితాలో లేనట్లయితే వెంటనే నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మాడిస వెంకట్రావు, మేడిశెట్టి విజయ్, కోసేరి తాతరావు, సుబ్బరాజు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

27న నిర్వాసితులతో సమావేశం

ప్రజాశక్తి-మునగపాక : అనకాపల్లి- అచ్చుతాపురం రోడ్డు మార్గంలో భూములు, ఇండ్లు కోల్పోతున్న నిర్వాసితులతో ఈ నెల 27వ తేదీన స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సమావేశం జరపనున్నారని గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు సోమవారం ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో నిర్వాసితుల సమస్యలపై వినతిపత్రం సమర్పించిన విషయం విధితమే. స్పందించిన విజయ్ కుమార్ నిర్వాసితులకు నష్టపరిహారం విషయంలో చర్చలు జరుపుతానని దానికి నిర్వాసితులు సహకరించాలని విజయ్ కుమార్ కోరినట్లు చెప్పారు.

పుట్టెడు దు:ఖంలోనూ పది పరీక్షకు..

- రాత్రంతా తండ్రి మృతదేహం వద్ద రోదన
అంతిమ యాత్ర జరగక ముందే పరీక్షకు హాజరు



పరీక్ష రాస్తున్న గౌరీ శంకర్ (సర్కిల్‌లో ఉన్న విద్యార్థి)

ప్రజాశక్తి-అనకాపల్లి డెస్క్

కేన్సర్‌తో బాధపడుతున్న తండ్రి ఆకస్మిక మరణించగా, రాత్రంతా మృతదేహం వద్ద రోధించి, ఉదయం అంతిమ సంస్కారాలు జరగకుండానే దు:ఖసాగరంలోనూ ఓ విద్యార్థి పదో తరగతి పరీక్షకు హాజరైన హృదయ విదారక సంఘటన దేవరాపల్లి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... దేవరాపల్లి మోడల్ కాలనీకి చెందిన రొంగలి సింహాచలం (42) కేన్సర్ బారిన పడి ఇంటి దగ్గరే చికిత్స పొందుతూ ఉండేవారు. బుట్టలు అల్లుకుని జీవించే నిరుపేద కుటుంబానికి చెందిన ఆయనకు భార్య లక్ష్మి, 10, 7వ తరగతులు చదువుతున్న కుమారులు గౌరీశంకర్ గణేష్ ఉన్నారు. కేన్సర్ వ్యాధితో బాధపడుతున్న సింహాచలం ఆదివారం రాత్రి అకస్మాత్తుగా మృతి చెందారు. దీంతో కుటుంబం విషాదంలో మునిగిపోయింది. తెల్లవారితే పదో తరగతి పరీక్ష రాయాల్సిన గౌరీశంకర్ తన తండ్రి మరణించడంతో ఒక్కసారిగా కుంగిపోయాడు. రాత్రంతా తండ్రి మృతదేహం వద్ద రోదిస్తూ కూర్చున్నాడు. బంధువులంతా సోమవారం తండ్రి అంతిమయాత్రకు ఏర్పాట్లు చేశారు. మరో వైపు పదో తరగతి పరీక్ష రాయడానికి గౌరీశంకర్‌కు సమయం సమీపించడంతో తండ్రి అంతిమయాత్రలో పాల్గొనకుండానే కుటుంబ సభ్యుల రోదనల మధ్య తండ్రికి కడసారి కన్నీటి వీడ్కోలు పలికాడు. అనంతరం బంధువుల సహకారంతో ద్విచక్ర వాహనంపై తెనుగుపూడి గురుకులంలోని పరీక్షా కేంద్రానికి చేరుకొని గణితం పరీక్ష రాసి తిరిగొచ్చాడు. అప్పటికే తన తండ్రి అంతిమ సంస్కారాలు పూర్తయ్యాయి.

ఉరుములు, ఈదురుగాలులతో వర్షం

ప్రజాశక్తి-చోడవరం : మండలంలో సోమవారం సాయంత్రం అకస్మాత్తుగా ఆకాశం మబ్బు పెట్టి సుమారు అరగంట పాటు వర్షం కురిసింది. కొద్ది రోజులుగా మండుతున్న ఎండలతో అల్లాడిపోతున్న జనానికి ఈ వర్షం ఉపశమనం కలిగించింది జల్లులతో ప్రారంభమైన వర్షం సుమారు 30 నిమిషాల పాటు ఉరుములు మెరుపులతో ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వాన కురిసింది. దీంతో ఆర్టీసీ కాంప్లెక్స్, ఆంధ్ర బ్యాంక్ జంక్షన్ తదితర ప్రాంతాల్లో వర్షం నీరు రోడ్లపై ప్రవహించింది. మార్చి నెల ప్రారంభం నుంచి ఎండల దాటికి అల్లాడిపోయిన ప్రజానీకం సోమవారం సాయంత్రం కురిసిన వడగళ్ల వాన సేద తీర్చిందని సంతోషం వ్యక్తం చేశారు.

క్షయపై అవగాహనా ర్యాలీలు



భీమిలిలో క్షయ వ్యాధి నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి- భీమునిపట్నం

క్షయ వ్యాధి నివారణపై స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం, క్షయ విభాగం ఆధ్వర్యాన సోమవారం పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఎం.ఫణికుమార్ ఆరోగ్య కేంద్రం వద్ద ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ మెయిన్ రోడ్డు మీదుగా పాత బస్టాండ్ వరకు చేరింది. ఈ సందర్భంగా డాక్టర్ ఫణి కుమార్ మాట్లాడుతూ, రెండు వారాల పాటు కఫంతో కూడిన దగ్గు ఉంటే అందుబాటులో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్ష చేయించుకోవాలని సూచించారు. క్షయ వ్యాధి ఎలా వస్తుంది, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు గోవింద్, ప్రతిభ, సురేశ్ తదితరులు పాల్గొన్నారు

మధురవాడ : ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా మారికవలసలోని గాయత్రి మెడికల్ కాలేజీలో క్షయ వ్యాధిపై పలు పోటీలు నిర్వహించారు. పోటీలో విజేతలకు రూ.5 వేలు బహుమతిగా అందించారు. డీన్ డాక్టర్ సుబ్బారావు ఆదేశాల మేరకు పల్మనరీ హెచ్ఓడి డాక్టర్ శైలేంద్ర చక్రవర్తి ఆధ్వర్యాన ఈ ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజీ విద్యార్థులు, మధురవాడ టీబీ యూనిట్ ల్యాబ్ సూపర్‌వైజర్ వి.వీరబ్రహ్మం, సురేష్, గోపీనాథ్, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోట : జాతీయ క్షయవ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ రజిని ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ, అవగాహన సదస్సు నిర్వహించారు. క్షయవ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని డాక్టర్ రజని కోరారు. క్షయవ్యాధి రహిత భారత్‌కు సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి పాతాళ రామారావు, హెచ్ఎస్ రమణ, హెచ్‌వి. యర్రమ్మ, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

కశింకోట : ప్రపంచ టీబీ డే సందర్భంగా మండంలోని తాళ్లపాలెం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో క్షయ వ్యాధిపై అవగాహన సదస్సు సోమవారం నిర్వహించారు. గురుకుల ప్రిన్సిపాల్ జె గ్రేస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో వెల్ఫేర్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ టీబీ వ్యాధి లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలు, నివారణ గురించి సంపూర్ణ అవగాహన కల్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ శ్రీదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సబ్బవరం : స్థానిక డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో క్షయ వ్యాధిపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ కె.కన్నంనాయుడు మాట్లాడుతూ క్షయ వ్యాధిపై పూర్తి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గురుకులం ప్రిన్సిపాల్ ఎస్.రామకృష్ణ, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



కశింకోట మండలం తాళ్లపాలెంలో...

నిరంతరం వైద్య సేవలు అందించాలి

ప్రజాశక్తి-సబ్బవరం : రోగులకు నిరంతరం వైద్య సేవలు అందించాలని ఎంపిపి బోకం సూర్యకుమారి అన్నారు. మండలంలోని గుల్లేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ సమావేశం ఎంపీపీ సూర్యకుమారి అధ్యక్షత సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు వారి ఆరోగ్య అవసరాలు కోసం ఆసుపత్రిని ఉపయోగించుకోవాలని కోరారు. ఆసుపత్రిలో ప్రసవాలు చేస్తున్నందున ఇక్కడ గర్భిణీలు ప్రసవాలు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు బోకం రామునాయుడు, గుల్లేపల్లి సర్పంచ్ బండారు మంగ శ్రీనివాసరావు, అమృతపురం సర్పంచ్ బైలపూడి గౌరి, పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ డి.దమయంతి దేవి కమిటీ సభ్యులు ఎల్ల నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

బాలల సంక్షేమ సమితిలో సభ్యులుగా నియమించడానికి దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-అనకాపల్లి : జిల్లాలోని బాలల సంక్షేమ సమితి, బాలల న్యాయ మండలిలలో సభ్యులుగా నియమించుటకు అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు బాలల సంక్షేమం, సంస్కరణల సేవలు, వీధి బాలల సంక్షేమ శాఖ జిల్లా పర్యవేక్షణ అధికారి వై.చంద్రశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బాలల సంక్షేమం, సంస్కరణల సేవలు, వీధి బాలల సంక్షేమ శాఖ సంచాలకులు వారు రక్షణ, ఆదరణ కరవైన పిల్లలు, నేరారోపణ చేయబడిన పిల్లల కేసులను పరిష్కరించేందుకు అనకాపల్లి జిల్లాలోని బాలల సంక్షేమ సమితి, బాలల న్యాయ మండలిలలో సభ్యులను నియమించుటకు అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తూ ఈనెల 22న ప్రకటన విడుదల చేసినట్లు తెలిపారు. దీని గురించిన పూర్తి నోటిఫికేషన్, అర్హతల వివరాలు, దరఖాస్తు ఫారం https://wdcw.ap.gov.in అనే వెబ్సైట్ నుంచి పొందవచ్చని పేర్కొన్నారు. ఆసక్తి గల, అర్హత గల అభ్యర్థులు సదరు వెబ్సైట్ నుండి వివరాలు, అప్లికేషన్ డౌన్లోడ్ చేసుకొని ఏప్రిల్ 9వ తేదీ లోగా డైరెక్టర్, బాలల సంక్షేమం, సంస్కరణల సేవలు, వీధి బాలల సంక్షేమ శాఖ, విజయవాడకు పంపించాలని కోరారు. మరింత సమాచారం కొరకు జిల్లా పర్యవేక్షణ అధికారి వారిని ఫోన్ నెంబరు 9030153369లో సంప్రదించవచ్చని తెలిపారు.

ట్రాన్స్ జెండర్ల భద్రతకు ప్రత్యేక చట్టం తేవాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : ట్రాన్స్ జెండర్ల భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక చట్టం తేవాలని ట్రాన్స్ జెండర్లు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ భీమరశెట్టి రాంకీ ఇటీవల హత్యకు గురైన ట్రాన్స్‌జెండర్ దీప అంశంపై ట్రాన్స్‌జెండర్స్‌ని కలిసి సంతాపం తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనకాపల్లిలో హత్యకు గురైన ట్రాన్స్‌జెండర్ దీప మృతిపై శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ జిల్లా ఎస్‌పితో మాట్లాడినట్లు చెప్పారు. ఇప్పుడు నిందితుడిని పట్టుకొని జైలుకు పంపడమే కాకుండా కేసు త్వరితగతిన ట్రయిల్ అయ్యే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ట్రాన్స్‌జెండర్స్ మాట్లాడుతూ తమకు ప్రత్యేక చట్టాలు లేవని, అన్యాయం జరిగితే సమాజం, వ్యవస్థలు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాంకీ మాట్లాడుతూ కొణతాల రామకృష్ణ నియోజకవర్గానికి వచ్చిన వెంటనే ట్రాన్స్ జెండర్‌లతో సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో జనసేన నేతలు పలువురు పాల్గొన్నారు.

31లోగా ధాన్యం సేకరణ చేపట్టాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : 2024-25 ఖరీఫ్ పంట కాలానికి సంబంధించిన ధాన్యం మార్చి 31వ తేదీ లోగా విక్రయించుకోవాలని జాయింటు కలెక్టరు ఎమ్. జాహ్నవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 7893 మంది రైతులనుండి 58.147 కోట్ల రూపాయలు విలువచేసే 25372.880 మెట్రిక్ టన్నుల ధాన్యం రైతు సేవా కేంద్రాలలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించడం జరిగిందని తెలిపారు. ధాన్యం సేకరణకు 2025 మార్చి 31వ తేదీ గడువుగా నిర్ణయించడం జరిగిందన్నారు. జిల్లాలోని రైతులంతా తాము పండించిన ధాన్యమును ఇంకనూ ఎవరైనా విక్రయించవలసి ఉంటే సత్వరమే సంబంధిత ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంప్రదించి విక్రయించాలని కోరారు.

దస్తావేజు లేఖర్ల సంఘం సమావేశం

ప్రజాశక్తి-సబ్బవరం : రాష్ట్ర దస్తావేజు లేఖర్ల సంక్షేమ సంఘం కార్యవర్గ సమావేశంలో స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ దస్తావేజు లేఖర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం జాయింట్ సెక్రటరీ శేఖర మంత్రి శ్రీనివాసరావు మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా నుండి తనతో పాటు సబ్బవరం సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ దస్తావేజులేఖర్లు బి.రామ్మూర్తి, వి.సీతారామమూర్తి పాల్గొని కార్యవర్గ సమావేశంలో పలు సలహాలు, సూచనలు అందించినట్లు తెలిపారు.

రైతులకు సకాలంలో విద్యుత్ అందించాలి


వినతిపత్రం ఇస్తున్న రైతు నేతలు, రైతులు

ప్రజాశక్తి-వడ్డాది : రైతులకు సకాలంలో ఉచిత విద్యుత్తును అందించాలని కోరుతూ ఎపి రైతు సంఘం నాయకులు సోమవారం బుచ్చయ్య పేట మండలం వడ్డాది విద్యుత్ శాఖ ఏఈ సోమరాజుకు రైతులతో కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎస్వి నాయుడు, మండల అధ్యక్షుడు పినపాత్రుని సాంబశివరావు మాట్లాడుతూ రైతుల పంట పొలాలకు 9 గంటల ఉచిత విద్యుత్ సరిగ్గా ఇవ్వకపోవడం వలన బంగారు మెట్ట, లోపూడి, ఎల్.సింగవరం గ్రామాల్లో వరి, చెరుకు, నువ్వులు, పప్పు దినుసులు వంటి పంటకు నీరు అందక ఎండిపోతున్నాయని, రైతులకు తీవ్ర నష్టం వాటిల్లితోందని పేర్కొన్నారు. ఉదయం 5 నుండి 10గంటల వరకు, మధ్యాహ్నం 3 నుండి 6 గంటల వరకు అంతరాయం లేకుండా విద్యుత్తును సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అంతరాయంతో ఇచ్చిన విద్యుత్ వలన పొలాలకు సాగునీరు సరిపోవటం లేదన్నారు. అధికారులు స్పందించి అంతరాయం లేని ఉచిత విద్యుత్తును రైతులకు అందించాలని డిమాండ్ చేశారు. బంగారు మెట్ట, లోపూడి, ఎల్ సింగవరం గ్రామాల్లో లైన్‌మెన్‌ను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సాయం అయ్యన్న దొర, బత్తుల శ్రీను, చిట్టి నాయుడు, ఎల్లపు శ్రీనుదొర తదితరులు పాల్గొన్నారు

పిజిఆర్ఎస్ అర్జీలను సకాలంలో పరిష్కరించాలి


అర్జీలు స్వీకరిస్తున్న జెసి జాహ్నవి తదితరులు

ప్రజాశక్తి-అనకాపల్లి

ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (పి.జి.ఆర్.ఎస్.) కార్యక్రమంలో ప్రజలు అందజేసిన అర్జీలను గడువులోపల పరిష్కరించాలని జాయింటు కలెక్టరు ఎమ్.జాహ్నవి ఆదేశించారు. జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (పి.జి.ఆర్.ఎస్.) కార్యక్రమంలో జాయింటు కలెక్టరు ఎం.జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, కె.ఆర్.సి.సి. స్పెషల్ డిప్యూటీ కలెక్టరు ఎస్.వి.ఎస్.సుబ్బలక్ష్మి, గృహనిర్మాణశాఖ ప్రాజెక్టు డైరెక్టరు వై. శ్రీనివాస్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. పి.జి.ఆర్.ఎస్. అర్జీలను సకాలంలో పరిష్కరించాలని, అర్జీలు రీ-ఓపెన్ కాకుండా పరిష్కారం అనంతరం అర్జీదారునితో మాట్లాడి పూర్తివివరాలు తెలియజేయాలని జాయింటు కలెక్టరు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో...

జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 30 ఫిర్యాదులు వచ్చాయి. వాటిలో ప్రధానంగా ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు, చీటింగ్ తదితర సమస్యలు ఉన్నాయని ఎస్పీ తుహిన్ సిన్హా పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించి, వారితో ముఖాముఖిగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులన్నింటిపైనా చట్టపరంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు, ఎస్పై డి.వెంకన్న పాల్గొన్నారు.

టిఎన్‌టియుసి విస్తృత స్థాయి సమావేశం

ప్రజాశక్తి-పరవాడ : పరవాడ మండలం తానం గ్రామంలో అనకాపల్లి పార్లమెంట్ టిఎన్‌టియుసి విస్తృత స్థాయి సమావేశం జరిగింది. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గొట్టిముక్కల రఘురామరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్మికుల సమస్యలపైనా, సంఘం బలోపేతం కోసం కార్యాచరణ గురించి చర్చించారు. జిల్లాలోని పరిశ్రమలలో తరచూ జరుగుతున్న ప్రమాదాలలో కార్మికుల భద్రత విషయంలో జరుగుతున్న లోటుపాట్లుపైనా వారి హక్కుల కొరకు దృష్టి సారించాలని రాష్ట్ర అధ్యక్షులు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, టిఎన్‌టియుసి నాయకులు రొంగలి గోపాలకృష్ణ, లెనిన్ బాబు, సూర్యనారాయణ, నరేంద్ర కుమార్, గొర్లి శ్రీను, గణేష్ పాల్గొన్నారు.

మంత్రి అనితకు జన్మదిన శుభాకాంక్షలు

ప్రజాశక్తి-కశింకోట : రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత జన్మదిన వేడుకలు సందర్భంగా టిడిపి మండల నాయకులు సోమవారం ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొంతిని శ్రీనివాసరావు, అచ్చర్ల, తాళ్ళపాలెం గ్రామ టీడీపీ అధ్యక్షులు నైనముశెట్టి రమణ రావు, ఉల్లింగల రమేష్, జె.నూకి నాయుడు పాల్గొన్నారు.

చురుగ్గా డ్రెయినేజీ నిర్మాణ పనులు

ప్రజాశక్తి-అచ్యుతాపురం : మండలంలోని తిమ్మరాజుపేట గ్రామంలో గ్రామ సర్పంచ్ ఎస్ భాగ్యలక్ష్మి బాపు నాయుడు ఆధ్వర్యంలో మండల పరిషత్ నిధులు నాలుగున్నర లక్షల రూపాయలతో మురుగు కాలువ నిర్మాణం పనులు చురుగ్గా చేస్తున్నారు. కాళ్ళ సత్యం ఇంటి దగ్గర నుంచి గ్రామ సచివాలయం వరకు సిమెంట్ కాంక్రీట్ మురుగు కాలువ పనులు చేస్తున్నారు. గతంలో నిర్మించిన కాలువ లోతట్టుగా ఉండటంతో వర్షాలకు మట్టి కాలువలోకి చేరి పూడిక పోతుంది. ప్రస్తుతం రహదారి కన్నా ఎత్తుగా కాలువ గోడను నిర్మిస్తున్నారు.

శ్మశాన ప్రహరీ నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి-అనకాపల్లి : జీవీఎంసీ 84వ వార్డు కొండ కొప్పాక గ్రామంలో శ్మశాన వాటికలో ప్రహరీ నిర్మాణ పనులను టిడిపి వార్డు ఇన్‌ఛార్జి మాదంశెట్టి నీలబాబు సోమవారం పరిశీలించారు. సచివాలయంలో సమగ్ర సర్వేపై అవగాహన కల్పించడానికి కొండకొప్పాకలో మహిళలతో సమావేశం అనంతరం ప్రజలు విజ్ఞప్తిపై శ్మశానవాటిక పరిశీలనను సచివాలయ సిబ్బందితో నీలబాబు పనులు పరిశీలించారు. పనుల జరుగుతున్న విషయాలను ఏఈని అడిగి తెలుసుకున్నారు. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. 25 లక్షలు జీవీఎంసీ నిధులతో ఈ ప్రహరీ నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వానపల్లి బాబురావు, బోయిన మురళి, వామాల కాశీ, జనసేన నాయకులు గిరి, గోపి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ప్రవేశాలకు ప్రత్యేక చర్యలు



కస్తూర్బా పాఠశాల సందర్శనలో జిసిడిఒ పద్మావతి

ప్రజాశక్తి - రావికమతం : మండలంలోని గర్నికం కెజిబివి పాఠశాలను జిసిడిఒ పద్మావతి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలో ఇంటర్మీడియట్ అడ్మిషన్లు పూర్తిస్థాయిలో చేపట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. ఇటీవల 10వ తరగతి పరీక్షలు రాసిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కస్తూర్బా విద్యాలయాల్లో అడ్మిషన్లకు వెళ్లేలా అవగాహన కల్పిస్తామన్నారు. ఇంటర్ బైపిసి గ్రూపులో 40 సీట్లు ఉన్నాయని, ఆసక్తిగల విద్యార్థినులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఇంటర్మీడియట్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకుగాను పూర్తిస్థాయి సిబ్బంది నియమించామన్నారు. ఆరు నుంచి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లలో చేరగోరే విద్యార్థినులు వచ్చేనెల 11 లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రాధాన్యతాక్రమంలో, రోస్టరు పద్ధతిలో విద్యార్థులకు ప్రవేశార్హత కల్పిస్తామన్నారు. రావికమతం మండలానికి చెందిన స్థానికులకే మొదటి ప్రాధాన్యత ఉంటుందన్నారు. స్థానిక కస్తూర్బాలో 280 మంది విద్యార్థులకుగాను, 274 మంది ఉన్నారని, ఆరు సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. పాఠశాలలో భోజన వసతి, విద్యాబోధన, తదితర సౌకర్యాలపై ఆరా తీసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ ,ఉపాధ్యాయ సిబ్బంది ఉన్నారు.

అంగన్వాడీలకు శిక్షణ



శిక్షణలో పాల్గొన్న అంగన్వాడీలు

ప్రజాశక్తి- అనకాపల్లి డెస్క్ : అంగన్వాడీ కార్యకర్తలకు మూడురోజులపాటు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎస్.రాయవరం సిడిపిఒ శ్రీ విద్య తెలిపారు. సోమవారంకొర్రుప్రోలు సెక్టారు పరిధిలోని 26మంది అంగన్వాడీ టీచర్లకు మొదటిరోజు కొర్రుప్రోలు రైతుభరోసా కేంద్రంలో ఐదు అంశాలపై శిక్షణ ఇచ్చారు. వీటిలో శారీరక, మానసిక, సాంఘిక ఉద్యోగాభివృద్ధి వంటి అంశాలపై టీచర్లకు అవగాహన కల్పించారు. పిల్లల మానసిక వికాసానికి, శారీరక ఎదుగుదలకు తీసుకోవా జాగ్రత్తలను, తల్లిదండ్రులకు ఇవ్వాల్సిన సూచనలను వివరించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్లు యండి నిషా, సి హెచ్ సత్యవతి, అంగన్వాడీ టీచర్లు పాలపర్తి సావిత్రి, టి సుబ్బలక్ష్మి ఆర్ లోవకుమారి పాల్గొన్నారు.

కొబ్బరిచెట్ల ఆదాయం దుర్వినియోగంపై విచారణ చేపట్టాలి

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్ : మాకవరపాలెం మండలం గిడుతూరు గ్రామంలో గల 100 ఎకరాల సుకలయ్య చెరువు వద్ద చేపలు, చెరువు గట్టుపై గల 1200 కొబ్బరి చెట్ల ఆదాయం దుర్వినియోగంపై తగు చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన చిటికెల వెంకటరామచంద్రరావు ఆధ్వర్యంలో సోమవారం నర్సీపట్నం ఆర్‌డిఒ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ఈ చెరువుకు జలవనరుల శాఖ ఆరుసార్లు ఎన్నికలు నిర్వహించినప్పటికీ, ఏనాడూ సంబంధిత శాఖలకు సమాచారమివ్వకుండా, ఎటువంటి బహిరంగ వేలంపాట నిర్వహించకుండా చేపలు అక్రమంగా పట్టుకోవడంతోపాటు చెరువు గట్టుపై ఉన్న చెట్ల ఫలసాయాన్ని విక్రయిస్తూ డబ్బులు దుర్వినియోగం చేశారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, సుకలయ్య చెరువు ఏ శాఖ పరిధిలోకి వస్తుందో నిర్ధారించి, చెరువులో చేపల పెంపకం ద్వారా వచ్చే ఆదాయంతోపాటు గట్టుపై ఉన్న కొబ్బరిచెట్ల ఫలసాయాన్ని వేలం వేసి ప్రభుత్వానికి ఆదాయం సమకూరేలా చర్యలు చేపట్టాలని కోరారు.

నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలి



ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేస్తున్న అప్పలరాజు, రైతులు

ప్రజాశక్తి -నక్కపల్లి: వైజాగ్, చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం అప్పలరాజు, డి ఎల్ పురం గ్రామ సర్పంచ్ కిల్లాడ రామకృష్ణ, మాజీ ఎంపిటిసి గింజాల వెంకటరమణ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఆర్‌డిఒ వివి రమణకు, తహసిల్దార్ నరసింహమూర్తికు వినతిపత్రం అందజేశారు. సాగు భూములకు వెంటనే పరిహారం చెల్లించాలని, డి ఫారం, సాగు భూములలో గల తోటలకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని కోరారు. పరిహారం చెల్లించిన తర్వాతే కారిడార్ పనులు చేపట్టాలన్నారు. డిఎల్ పురం గ్రామంలో సర్వే నెంబరు 193 నుండి 199 వరకు గల 64 ఎకరాలు డి ఫారం భూములను 14 మంది నిరుపేదలు సాగు చేసుకుంటున్నారన్నారు. ఆ భూములకు ఎటువంటి పరిహారం చెల్లించకుండా కారిడార్ పనులు చేపట్టడం సరికాదని, వారందరికీ పరిహారం ఇచ్చాకే పనులు చేపట్టాలని కోరారు. దీనిపై ఆర్‌డిఒ స్పందిస్తూ, నిర్వాసితుల సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామనిహామీ ఇచ్చారు.. కార్యక్రమంలో నిర్వాసితులు వేగేసిన కృష్ణంరాజు , కుందేటి రమణ అప్పారావు పాల్గొన్నారు.

భూరికార్డుల తారుమారుపై చర్యలు చేపట్టాలి



ఆందోళన చేస్తున్న గిరిజనులు

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్ : ఆదివాసీ సాగు అనుభవంలో ఉన్న భూముల రికార్డుల మార్చేసిన గొలుగొండ తహశీల్దార్‌పై చర్యలు తీసుకోవాలని సోమవారం ఆదివాసీలు నర్సీపట్నంలో నిరసన ర్యాలీ చేపట్టారు. ఆర్‌టిసి కాంప్లెక్స్ నుంచి ఆర్‌డిఒ కార్యాలయం వరకు ఆదివాసీలు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఆర్‌డిఒ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిలభారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె.జనార్ధన్ మాట్లాడుతూ గొలుగొండ మండలం పాతమల్లంపేట రెవెన్యూ గ్రామం సర్వే నెంబరు 850లో అమెరికాకు చెందిన దుగ్గిరాల బాలకృష్ణ సాగు అనుభవంలో ఉన్నాడని చూపిస్తూ ఫిబ్రవరి 22న గొలుగొండ తహశీల్దార్ శ్రీనివాసరావు భూమి రికార్డులను సృష్టించారన్నారు. 50ఏళ్ల క్రితం దేశాన్ని విడిచి వెళ్లిపోయి, అక్కడ పౌరుడైన వ్యక్తి దుగ్గిరాల బాలకృష్ణ పేరిట 50 ఏళ్ల కాలంలో గడబపాలెం ఆదివాసీలు సాగు అనుభవంలో ఉన్న భూములను రాయడం దుర్మార్గమన్నారు. ఆయా భూములలో పెంచిన జీడిమామిడి తోటలు, ఇతర వృక్షాలు వారు కట్టుకున్న ఇల్లు దేవాలయం, చర్చి ఇందుకు నిదర్శనమని, తక్షణమే ఆదివాసీ గిరిజనులకు న్యాయం చేయాలన్నారు.

బల్క్ డ్రగ్ పార్క్‌కు భూసేకరణ వద్దు

ప్రజాశక్తి -నక్కపల్లి : బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటుకు భూములు ఇచ్చేది లేదని జానకయ్యపేట వాసులు స్పష్టం చేశారు. సోమవారం అనకాపల్లి కలెక్టరేట్ కార్యాలయంలో బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటుకు చేపట్టనున్న భూసేకరణ వ్యతిరేకిస్తూ పిజిఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశారు. ఇప్పటికే హెటిరో డ్రగ్స్ కాలుష్యం కారణంగా అనేక అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని, బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు చేస్తే సమస్య మరింత జఠిలమౌతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమల స్థాపనకు జానకయ్యపేటలో భూసేకరణను నిలుపుదల చేయాలని గ్రామ సర్పంచ్ కురుందాసు నాగ సత్యవేణి, గ్రామస్తులు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇటీవల స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనిత, తహసిల్దార్ నరసింహమూర్తి ఆధ్వర్యంలో భూసేకరణకు గ్రామసభ నిర్వహించారని, దీన్ని వ్యతిరేకిస్తూ రైతులు,గ్రామస్తులంతా ఉమ్మడిగా నిర్ణయం తీసుకున్నామని, ఈ మేరకు అందరి సంతకాలతో కలెక్టరేట్‌లో అధికారులకు వినతిపత్రం అందజేశామని కురుందాసు అప్పలరాజు తెలిపారు. గ్రామస్తులు బాలకృష్ణ,రామకృష్ణ, వరహాలు తెలిపారు.



స్పందనలో ఫిర్యాదుకు వచ్చిన జానకయ్యపేట వాసులు

డాక్టర్ గణేష్‌బాబుకు సేవారత్న పురస్కారం



సేవారత్న పురస్కారం అందుకుంటున్న డాక్టర్ గణేష్ బాబు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : సర్వేజనా సుఖినోభవంతు సంస్థ ఆధ్వర్యంలో ఉగాది జాతీయ స్థాయి పురస్కారాల ప్రదానోత్సవం 2025లో భాగంగా హైదరాబాద్‌లోని సుందరయ్య కళానిలయంలో జాతీయ వినియోగదారుల మండలి అధ్యక్షులు మండడి కృష్ణారెడ్డి సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డాక్టర్ ఎస్‌పి భారతి, హైకోర్టు జడ్జి జస్టిస్ డాక్టర్ జి చంద్రయ్య, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ తెలంగాణ చైర్మన్ జస్టిస్ నారాయణ సమక్షంలో విశాఖకు చెందిన డాక్టర్ ఎస్‌వి.గణేష్ బాబు సేవారత్న పురస్కారం అందుకున్నారు. గణేష్ బాబు సీనియర్ కస్టమర్ ఇంజినీర్, క్రికెట్ క్రీడాకారుడు, అంపైర్, ఎన్‌సిసిలో సి అర్హత పొందిన యోగా టీచర్. ప్రతినెలా పది శాతం జీతాన్ని వివిధ రంగాలలో చిన్నపిల్లల ఆరోగ్యం, చదువు, ఆహారం, అలాగే పెద్ద వాళ్ల ఆరోగ్యం, ఆహారం, దేవస్థానాల నిర్మాణం, సాహిత్య సేవలో గ్రంథాల ముద్రణ, యోగ, క్రికెట్ పోటీలలో విజేతలకు బహుమతులు, కర్మకాండలకు, హాస్పటల్ ఖర్చులకు, ప్రకృతి వైపరీత్యాల్లో దెబ్బతిన్నవారికి వినియోగిస్తున్నారు. ఆయన సేవలకుగాను ఈ పురస్కారం దక్కింది.

ఉత్తమ డూప్ కృష్ణగా పరదేశి



మెమెంటో స్వీకరిస్తున్న పరదేశి

ప్రజాశక్తి- చీడికాడ : తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల్లో సూపర్ డూప్ కృష్ణగా చీడికాడకు చెందిన ఈగ్రప్పు పరదేశి మొదటి స్థానంలో ఎంపికైనట్లు పరదేశి తెలిపారు ఇటీవల ఉమ్మడి తెలుగు రాష్ట్రాల పరిధిలో డూప్ కళాకారులందరిలో అచ్చుపోలినట్లు ఉండే ఉత్తమ డూప్ కృష్ణగా తనను ఎంపిక చేశారని పరదేశి తెలిపారు. రెండు రాష్ట్రాల నుంచి 45 మంది ఈ పోటీల్లో పాల్గొని, తాము నటించిన పలు వీడియోలను ఎంపికకు పంపగా, వాటిని పరిశీలించిన ఆల్ ఇండియా కళా రంగం ప్రతినిధులు చీడికాడ మండల కేంద్రానికి చెందిన తనను ఉత్తమ డూప్ కృష్ణగా ఎంపిక చేశారన్నారు. ఈ మేరకు ఆల్ ఇండియా కళారంగం ప్రతినిధులు రవి, బాలు చీడికాడలోని పరదేశి ఇంటికి స్వయంగా వచ్చి, ఘనంగా సత్కరించి మెమెంటో అందజేశారు. కార్యక్రమంలో కళాకారులు రమేష్, శంకర్, పాల్గొన్నారు.

తహశీల్దార్‌గా కిషోర్ లింకన్

ప్రజాశక్తి - చీడికాడ : మండలంలో నిబంధనలకు విరుద్ధంగా ఇసుక, మట్టి గ్రావెల్ తరలిస్తే చర్యలు తప్పవని తహశీల్దార్ కిషోర్ లింకన్ హెచ్చరించారు. చీడికాడ మండల రెవిన్యూ నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన కిషోర్ లింకన్ సోమవారం విలేకరులతో మాట్లాడుతూ మండలంలో ఇసుక రీచ్‌లు లేవని, ఎవరైనా ఇసుక రవాణా చేయాలనుకుంటే గుర్తింపు పొందిన రీచ్‌ల నుండి అనుమతి పత్రాలతో తరలించాల్సి ఉందన్నారు. నిబంధన అతిక్రమిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

ధర్నాలు.. వినతులు



ధర్నా చేస్తున్న వైద్యఆరోగ్యశాఖ కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు

కార్మిక, ప్రజా సమస్యలను పరిష్కరించాలంటూ విశాఖ జిల్లాలో కలెక్టరేట్, జివిఎంసి కార్యాలయాల వద్ద సోమవారం ధర్నాలు జరిగాయి. అనంతరం అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు.

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలంటూ పిఒడబ్ల్యు విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ధర్నా చేపట్టారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.లక్ష్మి ధర్నాను ప్రారంభించి మాట్లాడారు. సూపర్ సిక్స్ పథకాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.వెంకటలక్ష్మి, ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.వెంకటేశ్వర్లు, భీమ్‌సేన్ వార్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.చిన్నారావు, రాజేంద్రప్రసాద్, భారత నాస్తిక సమాజం జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నూకరాజు, ప్రొఫెసర్ ఎస్. సూరప్పడు పాల్గొన్నారు.

ఎపి వైద్య మిత్ర కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యాన..

ఎపి వైద్య మిత్రలను ప్రభుత్వ కాంట్రాక్టు ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్ ఎదుట ఎపి వైద్య మిత్ర కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు నాగ మల్లీశ్వరి (మల్లిక), కార్యదర్శి అప్పలరాజు మాట్లాడారు. అనంతరం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో యూనియన్ తరపున వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో కె.స్వర్ణ, జానకిరావు, మల్లిక్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై సిపిఎం ధర్నాలు

సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గ్రామాల్లో ప్రజా చైతన్య యాత్రలు నిర్వహించి గుర్తించిన సమస్యలపై సోమవారం మండల కేంద్రాల్లో ఆ పార్టీ ఆధ్వర్యాన ధర్నాలు నిర్వహించారు. అనంతరం సమస్యలను పరిష్కరించాలని అధికారులకు వినతిపత్రాలు అందజేశారు.

(ప్రజాశక్తి- విలేకర్ల యంత్రాంగం)

మూల స్వయంభూవరం గ్రామాన్ని సురక్షిత ప్రాంతానికి తరలించాలి : సిపిఎం రాష్ట్ర నేత లోకనాథం

పరవాడ : మండలంలోని కలపాక పంచాయతీ మూల స్వయంభువరం గ్రామం ఎన్టిపిసి కాలుష్య కోరల్లో చిక్కుకుందని, ప్రజలు పలు రోగాల బారిన పడుతున్నారని, ఆ గ్రామాన్ని వెంటనే సురక్షమైన ప్రాంతానికి తరలించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.లోకనాథం డిమాండ్ చేశారు. పరవాడ తహశీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల వద్ద సోమవారం సిపిఎం ఆధ్వర్యాన గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా లోకనాథం మాట్లాడుతూ కాలుష్యం వల్ల మంచినీరికి, మంచి గాలికి, మంచి నేలకు, మంచి నిద్రకు ఈ గ్రామ ప్రజలు నోచుకోవడం లేదన్నారు. కిడ్నీ, చర్మం, ఊపిరితిత్తులు, కంటి సమస్యలతో బాధపడుతున్నారని, పశువులు చూలు నిలవడం లేదని పేర్కొన్నారు. ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చే హామీ ప్రకారం గ్రామాన్ని వెంటనే సురక్షమైన ప్రాంతానికి తరలించాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఎన్టిపిసి పరిపాలన కార్యాలయం వద్ద ఆందోళన చేపడతామని హెచ్చరించారు. అనంతరం తహశీల్దారు, ఎంపిడిఒకు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గనిశెట్టి సత్యనారాయణ, గ్రామస్తులు నాగిరెడ్డి రామారావు, బొండా సూరిబాబు, తుంపాల మరిడియ్య, బత్తిన రాముడు తదితరులు పాల్గొన్నారు.

ల్యాండ్ పూలింగ్ రైతులకు ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయాలి

అనకాపల్లి : ల్యాండ్ పూలింగ్లో భూములు కోల్పోయిన రైతులకు నిబంధన ప్రకారం అభివృద్ధి చేసిన వుడా ప్లాట్లను వెంటనే రిజిస్ట్రేషన్ చేయాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్ శంకరరావు, మండల కన్వీనర్ గంటా శ్రీరామ్ మాట్లాడుతూ మండలంలోని కూండ్రం, కుంచంగి, రొంగలివానిపాలెం, విజె.పాలెం, సీతానగరం, మామిడిపాలెం, కొండుపాలెం, సంతపాలెం, కోడూరు రెవెన్యూ గ్రామాల్లో ల్యాండ్ పూలింగ్ ద్వారా రైతుల నుండి భూములు సేకరించడం జరిగిందని తెలిపారు. నాలుగేళ్లు కావస్తున్నా రైతులకు ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్లాట్లను రైతులకు రిజిస్ట్రేషన్ చేయాలని, రాజధాని అమరావతి రైతులు వలే ప్రతి ఏటా రైతులకు కౌలు చెల్లించాలని, ఇంతవరకు నష్టపోయిన పంటలకు నష్టపరిహారం వడ్డీతో సహా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎంజిల్లా కమిటీ సభ్యులు అల్లు రాజు, బొప్పే ఉమామహేశ్వరరావు, నాయకులు కాళ్ల తేలయ్యబాబు, కె.ఈశ్వరరావు, జి.సుభాషిణి, చలపతి, బి.నూక అప్పారావు, బాధిత రైతులు పాల్గొన్నారు.

కె.కోటపాడు : ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్థానిక ఎంపీడీవో, తహశీల్దారు కార్యాలయాల ఎదుట సిపిఎం ఆధ్వర్యాన ధర్నాలు నిర్వహించి, ఎంపీడీవోకు, తహశీల్దాకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి వెంకన్న మాట్లాడుతూ కె.కోటపాడు శ్రీకృష్ణుని ఆలయం వద్ద. ఎగువ యాతపేట, పూసలవీధి, విశ్వబ్రాహ్మణ వీధి, వి సంతపాలెం ఎస్సీ కాలనీ తదితర ప్రాంతాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించాలని, కె.కోటపాడు బుడగ జంగాల కాలనీ, రెల్లి వీధిలో పారిశుధ్యం మెరుగుపర్చాలని, పంచాయతీ కార్మికులకు జీవో ప్రకారం వేతనాలు చెల్లించాలని కోరారు. సిపిఎం నాయకులు గండి నాయనబాబు, వనము సూర్యనారాయణ, ఈ నాయుడుబాబు, ఎర్ర దేవుడు తదితరులు పాల్గొన్నారు.

జీడిపిక్కలకు మద్దతు ధరనివ్వాలి

మాడుగుల : జీడిపిక్కలకు కనీసం మద్దతు ధర రూ.200 ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శి ఇరట.నరసింహమూర్తి, కె.భవాని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో గిరిజన రైతులు పెద్దఎత్తున పాల్గొని నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జీడి పంటకు మద్దతు ధరపై ప్రభుత్వ ప్రకటన చేసి, రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. పంటలు నష్ట పోయిన రైతులకు పరిహారం చెల్లించాలని, ఈక్రాప్లో నమోదైన పంటలకు పెట్టుబడి రుణాలను అందజేయాలని కోరారు. ఏటా సీజన్లో జీడిపిక్కలకు గిట్టుబాటు ధర, మార్కెటింగ్ సదుపాయం లేకపోవడంతో దళారుల బారిన పడి గిరిజన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. దీనిపై రాష్ట్ర కేబినెట్లోనూ, అసెంబ్లీలోనూ చర్చించి, జీడి కొనుగోలుకు ప్రత్యేక బోర్డుఏర్పాటు చేయాలని కోరారు.

ప్రభుత్వపరంగా జీడిరైతులకు ప్రోత్సాహం లేకపోవడంతో వ్యాపారులంతా సిండికేటుగా మారి 80 కేజీల బస్తాను రూ.ఏడు వేలకుమంచి కొనుగోలు చేయడం లేదన్నారు. దళారుల బెడద నుంచి జీడిరైతులను రక్షించాలని డిమాండ్ చేశారు. జీడి పంటకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం బ్యాంకుల ద్వారా పంట రుణాలు అందించాలన్నారు. కార్యక్రమంలో గిన్నెపల్లి సన్యాసమ్మ. చెదల కష్ణ. కిల్లో సత్తిబాబు. కురిజా పెంటారావు,. బచ్చుల రాము,. బచ్చుల రాజు, నందిల రాజబాబు, గొర్లి వినోద్కుమార్, చిప్పాడ మారయ్య, అధిక సంఖ్యలో గిరిజన రైతులు పాల్గొన్నారు.



సిపిఎం ఆధ్వర్యాన మాడుగులలో ధర్నా చేస్తున్న గిరిజన రైతులు

సాగుదారులపై అక్రమ కేసులు ఎత్తేయాలి

యస్ రాయవరం : చి బంగారంమ్మ పాలెంలో 40ఏళ్లుగా కొబ్బరి, జీడి మామిడి తోటలు సాగుతో జీవనం సాగిస్తున్న రైతులపై ఆటవీ శాఖ అధికారుల అక్రమ కేసులు బనాయిస్తున్నారని, వాటిని వెంటనే రద్దు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి ఎం సత్యనారాయణ కోరారు. సోమవారం బాధిత రైతులతో కలిసి మండల కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, తహశీల్దార్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ, ఏళ్ల తరబడి సాగులో ఉన్న భూములకు అడంగల్లో పేర్లు నమోదుచేసి, సాగుహక్కు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీలకు పేస్లిప్పులు అందజేసి, బకాయి వేతనాలు చెల్లించాలని, వైఎస్ఆర్ కాలనీలో రోడ్లు, కాలువలు, మంచినీటి సదుపాయం కల్పించాలని కోరారు. ార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మైలపల్లి మాధవ, కారే దేవుడు, మైలపల్లి కాశి, మైలపల్లి దేవుడు, కారే స్వామి, కారే అప్పారావు, కారే కోటయ్య, మైల మైలపిల్లి అప్పల నరన, కారే సచ్చారు పాల్గొన్నారు



అనకాపల్లిలో ధర్నా చేస్తున్న సిపిఎం నేతలు



కె.కోటపాడులో ధర్నాలో సిపిఎం నేతలు



ఎస్.రాయవరంలో ధర్నా చేస్తున్నగిరిజన రైతులు

సేంద్రియ కూరగాయలకు డిమాండ్

ప్రజాశక్తి -కోటవురట్ల : మండల కేంద్రం పరిసర ప్రాంతాల్లో వెలుగు ప్రాజెక్టు సౌజన్యంతో సేంద్రియ ఎరువులతో సాగు చేస్తున్న కూరగాయలకు మండలంలో మంచి డిమాండ్ లభిస్తుంది, మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయం వద్ద సోమవారం విక్రయిస్తున్న కూరగాయలను మండల పరిషత్ కాంప్లెక్స్ ఆవరణలో ఉన్న ఉద్యోగులు ఇష్టపూర్వకంగా కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ కేంద్రం యూనిట్ ఇన్ఛార్జి పెద్దాడ రమణమ్మ మాట్లాడుతూ సేంద్రియ ఎరువులతో సాగుచేసిన కూరగాయలను తింటే మంచి ఆరోగ్యం లభిస్తుందని, అంతే కాకుండా ఈ కూరగాయలు ఎక్కువ కాలం నిల్వ ఉంటాయన్నారు, క్రిమిసంహారక మందులు, ఎరువులు వాడుకుండా వీటిని పండించి అమ్మకానికి తెస్తున్నట్లు తెలిపారు.


వెలుగు కార్యాలయం వద్ద విక్రయిస్తున్న సేంద్రియ కూరగాయలు


ఉపమాక వెంకన్నను దర్శించుకున్న జెడ్పి సిఇఒ

ప్రజాశక్తి- నక్కపల్లి : ప్రాచీన పుణ్యక్షేత్రమైన ఉపమాక వెంకన్నను సోమవారం జెడ్పి సిఇఒ పి నారాయణమూర్తి దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు ప్రసాద్ ఆచార్యులు ఆయనను స్వాగతించి, ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ చరిత్రను వివరించారు. ఆయన వెంట ఎంపిడిఒ డి సీతారామరాజు ఉన్నారు.


వెంకన్న ఆలయంలో జెడ్పి సిఇఒ

ఘనంగా హోంమంత్రి అనిత జన్మదిన వేడుకలు

- శుభాకాంక్షలు తెలిపిన పలువురు అధికారులు, నేతలు
- రక్తదానం, వైద్యశిబిరాలు, సేవా కార్యక్రమాల నిర్వహణ


పార్టీ శ్రేణులు, అభిమానుల మధ్య బర్త్డే కేక్ కట్ చేస్తున్న అనిత

ప్రజాశక్తి -నక్కపల్లి : నక్కపల్లి క్రిష్ టౌన్షిప్లోని క్యాంపు కార్యాలయం వద్ద రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.. పాయకరావుపేట నియోజకవర్గంతో పాటు రాష్ట్రం నలుమూలల నుండి పెద్దసంఖ్యలో ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికార యంత్రాంగం తరలివచ్చి హోం మంత్రి అనితకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గజమాలలు, పుష్పగుచ్చాలు, ఫోటో ఫ్రేమ్స్, జ్ఞాపికలు అందజేసి శాలువాతో సత్కరించారు. నాలుగు మండలాల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, చిట్టిబాబు, అబద్ధం,జానకి శ్రీను, కొప్పిశెట్టి బుజ్జి తదితర నాయకులు, కార్యకర్తలు నడుమ అనిత పుట్టినరోజు కేకును కట్ చేశారు.

ఐటిడిపి, టిఎన్ఎస్ఎఫ్,తెలుగు యువత ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించగా, 300 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అపోలో ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. పేదలకు మంత్రి అనిత దుస్తులు, సరుకులు పంపిణీ చేశారు.

మెగా క్రికెట్ టోర్నమెంట్లో విజేతగా నిలిచిన రాజయ్యపేట నూకతాత జట్టుకు మొదటి బహుమతిగా లక్ష రూపాయలు, జ్ఞాపికను, అలాగే రన్నరప్ పాయకరావుపేట క్రికెట్ లవర్స్ జట్టుకు రూ. యాభై వేల నగదు, జ్ఞాపికను హోం మంత్రి అనిత అందజేశారు.

విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతి రాజు, మాజీ ఎమ్మెల్యే రామా నాయుడు, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు, టిడిపి జిల్లా అధ్యక్షులు తాతయ్య బాబు, అనకాపల్లి జిల్లా ఎస్పి తుహిన్ సిన్హా, విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, డిఆర్డిఎ పిడిలు సచిదేవి, పూర్ణిమా దేవి, సిఇఒ నారాయణ మూర్తి, ఎంపిడిఒ డి సీతారామరాజు, పలు శాఖల అధికారులు, నాయకులు కొప్పిశెట్టి కొండబాబు, ప్రగడ వీరబాబు,గింజాల లక్ష్మణరావు, వైబోయిన రమణ, దార్ల కష్ణ, పుణ్యమంతుల బాబ్జి, కొప్పిశెట్టి వాసు, తోలేటి శ్రీనివాస్ తదితర నాయకులు మంత్రి అనితకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు. అనిత పుట్టినరోజు వేడుకతో మంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద పండుగ వాతావరణం నెలకొంది.


క్రికెట్ విజేతలకు బహుమతులు అందజేస్తున్న అనిత